ప్రజాశక్తి

మంగళవారం 7 నవంబర్ 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

విజిలీపేటలో విషాదం

- విజయవాడలో ప్రయాణికులపై దూసుకెళ్లిన వెళ్ళిన బస్సు
- చనిపోయిన ముగ్గురిలో ఇద్దరు చీరాలవాసులు
- 6 నెలల పసిబిడ్డతో సహా అమ్మమ్మ మృతి

విజిలీపేటలో కుమారి నివసించే ఇల్లు..

కుమారి (ఫైల్)

ప్రజాశక్తి-చీరాల

విజయవాడ ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికులపై బస్సు దూసుకెళ్లిన ఘటనలో చీరాల విజిలిపేటకు చెందిన ఓ వద్ధురాలు, ఆరు నెలల పసిబిడ్డ బస్సు టైర్ల కిందపడి అక్కడికక్కడే మృతి చెందారు. ఒకే కుటుంబం లో పసిబిడ్డ, అమ్మమ్మ మృతిచెందడంతో విజిలీపేటలో విషాదఛాయలు అలుముకు న్నాయి. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. చీరాల మండలం, విజిలిపేటలో నివాసం ఉంటున్న మోటాని రాజు, కుమారి (50) దంపతులుకు కొడుకు కిషోర్, కుమార్తె ఝూన్సీ ఇద్దరు సంతానం. కొన్ని సంవత్సరాల కుమార్తె ఝూన్సీకి ఇంకొల్లు ప్రాంతానికి చెందిన ఎలీషా అనే వ్యక్తితో వివాహం జరిపించారు. వీరికి నాలుగు సంవత్సరాల ఆయన్స్ అనే కొడుకు, ఆరు నెలల పసిబిడ్డ ఉన్నారు. ఎలీషా బాపట్ల ఎమ్మెల్యే వద్ద కారు డ్రైవర్ గా పనిచేస్తూ.. మూడు నెలల క్రితం ▶ 2లో

ప్రజారక్షణ భేరి

నేడు జిల్లాకు రాక

పలు నియోజకవర్గ కేంద్రాల్లో బహిరంగసభలు

అసమానతలు లేని అభివృద్ధి కోసం

CPM

15 నవంబర్ 2023 - విజయవాడ

ప్రజారక్షణభేరి

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ప్రజారక్షణ భేరి పేరుతో సిపిఎం రాష్ట్రంలో ప్రచారోద్యమం చేపట్టింది. ఇందులో భాగంగా రాష్ట్రంలో మూడు ప్రాంతాల నుంచి చేపట్టిన బస్సుయాత్రలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. రాయలసీమ ప్రాంతం నుంచి బయలుదేరిన బస్సుయాత్ర మంగళవారం నాడు నెల్లూరు జిల్లా నుంచి ప్రకాశం జిల్లాలోకి ప్రవేశించనుంది. ఇందుకోసం పార్టీ నాయకత్వం అన్ని ఏర్పాట్లూ చేసింది. పలు నియోజకవర్గ కేంద్రాల్లో బహిరంగసభలకు ఏర్పాట్లు చేశారు. బస్సు యాత్రకు జిల్లా సరిహద్దుల్లో కొండపి నియోజకవర్గం చిరుకూరుపాడు వద్ద స్వాగతం పలకనున్నారు. ఈ యాత్రకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే ఎం.ఎ.గఫూర్ నేతృత్వం వహిస్తున్నారు. కొండపి, సంతనూతలపాడు, ఒంగోలు, అద్దంకి తదితర నియోజకవర్గ కేంద్రాల్లో బహిరంగసభలూ నిర్వహిస్తున్నారు. కేంద్రంలో పాలన సాగిస్తున్న బిజెపి వల్ల రాష్ట్రానికి జరిగిన అన్యాయం.. అందుకు వంత పాడుతున్న వైసిపి ప్రభుత్వ విధానాలను జనంలోకి తీసుకుపోతోంది. ఇదే ప్రజారక్షణభేరి ఉద్దేశం కూడా..పోర్టులు, ఎయిర్‌పోర్టులు, విశాఖ ఉక్కు ఇలా అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్రం ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేస్తుంటే.. వైసిపి ప్రభుత్వం కూడా తలూపడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తోంది. వీటితో ▶ 2లో

డిసెంబర్ నాటికి వెలిగొండ పూర్తి

- జగన్ పాలనలో రాజ్యాంగ వ్యవస్థ విరాజిల్లుతోంది..
- సామాజిక సాధికార యాత్రలో... మంత్రులు నాగార్జున, సురేష్

మాట్లాడుతున్న మంత్రి నాగార్జున

వైఎస్‌ఆర్‌కు నివాళులర్పిస్తున్న విజయసాయిరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

సిఎం జగన్ పాలనలో రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థ విరాజిల్లుతోందని, డిసెంబర్ నాటికి వెలిగొండ ప్రాజెక్టు ఎలాంటి పెండింగ్ లేకుండా పూర్తవుతుందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి మేరుగు నాగార్జున, జిల్లా మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. వైసిపి తలపెట్టిన సామాజిక సాధికార బస్సుయాత్ర సోమవారం మార్కాపురం చేరుకుంది. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం స్థానిక గడియారం స్తంభం సెంటరులో ఏర్పాటుచేసిన బహిరంగ సభకు మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా మంత్రి నాగార్జున మాట్లాడుతూ గత ప్రభుత్వంలో విద్య, వైద్యం కోసం ఖర్చు చేసింది నామమాత్రమేనని ▶ 2లో

ఎఫ్ఐఆర్ కాపీల ప్రతులను దహనం చేస్తున్న నాయకులు

రైతాంగ ఉద్యమాన్ని అణచివేసేందుకే..

'న్యూస్‌క్లిక్'పై అక్రమ కేసులు 8లో ▶

బాణసంచా విక్రయ గోడౌన్ల తనిఖీ 8లో ▶

శింగరాయకొండలో కురుస్తున్న వర్షం

భారీ వర్షం 3లో ▶

ప్రజారక్షణ భేరి నేడు జిల్లాకు రాక

(మొదటిపేజీ తరువాయి)

పాటు జిల్లాల్లో అభివృద్ధిపై సాగుతున్న నిర్లక్ష్యం, పెండింగు ప్రాజెక్టులు, అభివృద్ధికి నోచుకోని వెనుకబడిన ప్రాంతాలపైనా దృష్టి సారించారు. ప్రజల అవసరాలపై చేసిన అధ్యయనం, చాలాకాలంగా ఉన్న ప్రజల డిమాండ్లపై సిపిఎం గళమెత్తుతోంది. వీటి సాధన కోసం పలు రూపాల్లో ఇప్పటికే ఆందోళనలు చేపట్టింది. ఇప్పుడూ వీటిని తెరపైకి తెచ్చి మరోసారి ఎజండాగా మార్చుతున్నారు. రాయలసీమ జిల్లా నుంచి ప్రారంభమైన బస్సుయాత్ర ప్రకాశం జిల్లాలోకి ప్రవేశిస్తుంది. ఈ బస్సుయాత్ర రాక నేపథ్యంలో జిల్లాలో అనేక సమస్యలను, పెండింగు ప్రాజెక్టులు, ఫ్లోరైడ్ వంటి దీర్ఘకాలిక సమస్యలు, రాష్ట్ర విభజన సందర్భంగా కేంద్రం ఇచ్చిన హామీలు, అభివృద్ధి ప్రాజెక్టులు, పరిశ్రమలు, ఉపాధి వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని సిపిఎం కోరుతోంది. ఇటీవలే జిల్లా సమగ్రాభివృద్ధి కోరుతూ సిపిఎం జిల్లా నాయకత్వం పాదయాత్ర చేపట్టిన సంగతి తెలిసిందే. ఆ పాదయాత్రలో వెనుకబడిన జిల్లాగా గుర్తించాలని, రూ.10 వేల కోట్లు ప్యాకేజీ ప్రకటించాలని, వెలుగొండ ప్రాజెక్టు పూర్తిచేయడం, దొనకొండ, కనిగిరి వద్ద పరిశ్రమల కేంద్రాలు, పాలేటిపల్లి, సంగమేశ్వర ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని, మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు, విద్య, వైద్యరంగాల్లో చేపట్టాల్సిన చర్యలు, ఇంకా గుండ్లకమ్మ ప్రాజెక్టు మరమ్మతులతో పాటు అసంపూర్తిగా ఆగిన ప్రాజెక్టులను పూర్తిచేయాలని డిమాండ్ చేస్తోంది. బస్సు యాత్రలో భాగంగా జరిగే సభల్లో వీటిని ప్రస్తావించను న్నారు. వీటికి తోడు ఆయా ప్రాంతాల్లో స్థానిక సమస్యల పైనా మాట్లాడనున్నారు. ప్రస్తుతం కరువు కూడా వచ్చింది. ఖరీఫ్‌లో పంటలన్నీ దెబ్బతిన్నాయి. కరువు సహాయకచర్యలు కూడా చేపట్టలేదు. కరువు జిల్లాల జాబితాలో జిల్లాల నుంచి ఒక్క మండలం కూడా గుర్తించలేదు. పాలకపక్ష ప్రజాప్రతినిధులకు పట్టలేదు. జిల్లాలో భూకుంభకోణాలు తీవ్రమయ్యాయి. కనిగిరి, మార్కాపురం, ఒంగోలు కేంద్రంగా భూకబ్జాలు ఆందోళన కలిగిస్తున్నాయి. నకిలీ పత్రాలతో భూములకు ఎసరు పెడుతున్నారు. ఇప్పుడు జిల్లాలో హాట్‌టాపిక్‌గా ఇదే మారింది. ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పుడు పూర్తిగా ఎన్నికలపైనే దృష్టి సారించాయి. సిపిఎం మాత్రం ప్రజాసమస్యలపై ప్రజారక్షణభేరి పేరుతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టింది. బస్సు యాత్రలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ కోరారు. జిల్లాలో మంగళవారం నాడు కొండపి, సంతనూతలపాడు, ఒంగోలు నియోజకవర్గ కేంద్రాల్లో బహిరంగసభలు జరగనున్నాయి. మధ్యాహ్నం నుంచి బాపట్ల జిల్లాలో బస్సుయాత్ర సాగనుంది.

విజిలీపేటలో విషాదం

(మొదటిపేజీ తరువాయి)

భార్యాబిడ్డలతో విజయవాడ వలస వెళ్లి కారుడ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ తరుణంలో ఎలీషాకు వారం రోజులు కారు బాడుగ ఉండటంతో భార్యాబిడ్డలను చీరాల పంపించేం దుకు అత్తగారికి ఫోన్ చేసి పిలిపించారు. కూతురు పసిబిడ్డ తల్లి కావడంతో తన వద్దకు తెచ్చుకునేందుకు ఆదివారం సాయంత్రం కుమారి చీరాల నుండి విజయవాడకు వెళ్ళింది. సోమవారం ఉదయం విజయవాడ నుండి చీరాలకు వచ్చేందుకు కుటుంబం అంతా విజయవాడ ఆర్టీసీ బస్టాండ్‌కు చేరుకున్నారు. బస్టాండ్‌లో పసిబిడ్డను తల్లి కుమారికి అప్పచెప్పి ఝాన్సీ తన పెద్ద కొడుకును తీసుకొని భర్తతో మంచినీళ్ల బాటిల్ కోసం వెళ్లింది. అదే సమయంలో బస్టాండ్‌లో గుంటూరు వెళ్లే ఆర్టీసీ ఏసీ బస్సు ఒక్కసారిగా ప్రయాణికులపై దూసుకొచ్చింది. ఆ సమయంలో అక్కడే కూర్చున్న అమ్మమ్మ కుమారి పసిబిడ్డపైకి బస్సు దూసుకురావడంతో వారు బస్సు టైర్ల కిందపడి అక్కడికక్కడే మృతిచెందారు. వీరితో పాటు గుంటూరుకు చెందిన మరో వ్యక్తి కూడా మృతిచెందారు. విషయం గమనించిన కుమార్తె ఝాన్సీ అక్కడికి వచ్చేసరికి ఓ వైపు తల్లి మరోవైపు పసిబిడ్డ విగత జీవులై పడి ఉండటం చూసి గుండెలవిసేలా రోదించి.. సొమ్మసిల్లి పడిపోయింది. ఫోన్ ద్వారా సమాచారం అందుకున్న కుటుంబసభ్యులు హుటాహుటిన విజయవాడకు చేరుకున్నారు. మృతదేహా లను పోస్టుమార్టం అనంతరం చీరాలకు తీసుకురానున్నట్లు బంధువులు చెబుతున్నారు. ప్రమాదంపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

డిసెంబర్ నాటికి వెలిగొండ పూర్తి

(మొదటిపేజీ తరువాయి)

ఎద్దేవా చేశారు. గజదొంగ చంద్రబాబుతో బిజెపి, పవన్ కళ్యాణ్ 2014 ఎన్నికల్లో ప్రజల వద్దకు వచ్చారని, అప్పట్లో 600 హామీలు ఇచ్చారని, వాటిలో ఏ ఒక్కటైనా అమలు చేశారా.? అని ప్రశ్నించారు. సిఎంగా చంద్రబాబు చేసిన మొదటి సంతకానికి మరో ఐదు సంతకాలు చేయాల్సి వచ్చిందన్నారు. ప్రజలు ఎవరు ఏమి చేస్తున్నారో గమనించాలన్నారు.

రూ.800 కోట్లతో నిర్వాసితులకు ప్యాకేజి

డిసెంబర్ నాటికి వెలిగొండ ప్రాజెక్టు ఎలాంటి పెండింగ్ లేకుండా పూర్తవుతుం దని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. నిర్వాసితు లకు రూ. 800 కోట్లు ప్యాకేజీగా ఇస్తున్నట్లు చెప్పారు. త్వరలో వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభం అవుతుందని చెప్పారు. వెనుకబడిన మార్కాపురం ప్రాంతంలో రూ.470 కోట్లతో మెడికల్ కాలేజి సిఎం జగన్ ఇచ్చారని, వచ్చే ఏడాది ప్రారంభమవుతుందని చెప్పారు. ఉద్దానం తరువాత ఫ్లోరిన్ పీడిత ప్రాంతం మార్కాపురమే అన్నారు. అందు కోసం కిడ్నీ రీసెర్చ్ సెంటర్ రూ.21 కోట్లతో మంజూరు చేశారన్నారు. చంద్రబాబు డ్రామాలు ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. కోర్టులను మోసం చేస్తున్నారన్నారు. ప్రజలను మోసం చేయడం ఆయనకు పెద్ద కష్టమేమీ కాదన్నారు. విద్య, వైద్యంపై అధిక శ్రద్ధ వహించిన సిఎం జగన్‌ను మరోసారి గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మాజీ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో ప్రజలు అభివృద్ధి చెందకపోయినా... చంద్రబాబు, ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలు మాత్రమే అభివృద్ధి చెందారన్నారు. కనీసం ఎస్సీ, ఎస్టీలు నివాసం ఉంటున్న ప్రాంతాల్లో కరెంటు కూడా ఇవ్వలేదన్నారు. సిఎం జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత ఆ కాలనీలన్నీ బాగుపడ్డాయన్నారు. కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ మాట్లాడుతూ చంద్రబాబు సిఎంగా ఉన్న సమయంలో ముస్లిం మైనార్టీలపై దేశ ద్రోహం కేసులు పెట్టడం జరిగిందన్నారు. ముస్లిములకు రాజకీయంగా చంద్రబాబు చేసిందేమీ లేదన్నారు. మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టును భూమిపూజతో మొదలు పెట్టింది డాక్టర్ వైఎస్ఆర్ అని.. దాన్ని ప్రారంభించేది కూడా సిఎం జగన్‌మోహన్‌రెడ్డే అని చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టు విషయంలోనూ అప్పట్లో ఎమ్మెల్యేలుగా ఉన్న కె.పి.కొండారెడ్డి, ఉడుముల శ్రీనివాసరెడ్డి సిఎంగా ఉన్న డాక్టర్ రాజశేఖరరెడ్డిని వెలిగొండకు ఒక సొరంగం సరిపోదని, మరో సొరంగం కావాలని కోరగా డాక్టర్ వైఎస్ఆర్ ఆలోచించకుండా రూ. 2500 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. సభా వేదిక ముందు వైసిపి రీజనల్ కో ఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి, జడ్‌పి చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ బహిరంగ సభలో జనం అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాయితీపై విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి-దర్శి: రైతులు సబ్సిడీపై శనగ విత్తనాలు పొందాలని స్థానిక మండల వ్యవసాయాధికారి వి బాలకృష్ణనాయక్ అన్నారు. సోమవారం మండలంలోని శామంతపూడి గ్రామంలో రైతులకు 293 క్వింటాళ్ల శనగ విత్తనాలను సబ్సిడీపై అందించారు. క్వింటా ధర రూ.4,860 చొప్పున రైతులకు అందించనున్నట్లు చెప్పారు. విత్తనం పొందిన రైతులు రబీ కాలానికి పంట సాగు చేసి నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు అరుణ, రైతులు పాల్గొన్నారు.

ఒంగోలు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి.నెం.226/2016

ఇన్

ఓ.యస్.నెం.143/2010

పమిడి మోహన్‌రావు ... డి.హెచ్.ఆర్

వర్సెస్

జి.ఆంజనేయులు (డైడ్) & వగైరాలు .... జె.డి.ఆర్లు

నోటీసు

To

4వజె.డి.అర్)గంగవరపు మదన్ మోహన్
తండ్రి ఆంజనేయులు వయస్సు 35 సం.లు

5వజె.డి.ఆర్) గంగవరపు వెంకట క్రిష్ణ చైతన్య
తండ్రి ఆంజనేయులు వయస్సు 32 సం.లు

పై ఇద్దరి అడ్రస్సు :
కొత్తమామిడిపాలెం గ్రామం ఒంగోలు మండలం ప్రకాశం జిల్లా.

మీరు పై కేసులో 4 మరియు 5 జె.డి.ఆర్లు అయి ఉండగా షెడ్యూలు ఆస్తి సేల్ కొరకు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ ఉద్దేశపూర్వకముగా తీసుకొనుట లేదని కోర్టువారికి తెలుపగా శ్రీయుత కోర్టువారు ఈ దిన పత్రికద్వారా మీకు నోటీసు పంపవలసినదిగా ఆదేశించియున్నారు. పై కేసు తే21-11-2023 దిన వాయిద అయి ఉన్నది. మీరు తే21-11-2023 ది ఉదయం 10:30 ని.లకు కోర్టువారియెదుట స్వయముగా గాని, న్యాయవాది ద్వారాగాని హాజరు కావలసినది, లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

స్థలం: ఒంగోలు
తేది : 06-11-2023 ఇట్లు

యం.ఎ.శేషాచార్యులు
డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాది
ఒంగోలు

ఒంగోలు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి.నెం.225/2016

ఇన్

ఓ.యస్.నెం.144/2010

పమిడి మోహన్‌రావు ... డి.హెచ్.ఆర్

వర్సెస్

జి.ఆంజనేయులు (డైడ్) & వగైరాలు .... జె.డి.ఆర్లు

నోటీసు

To

4వజె.డి.అర్)గంగవరపు మదన్ మోహన్
తండ్రి ఆంజనేయులు వయస్సు 35 సం.లు

5వజె.డి.అర్)గంగవరపు వెంకట క్రిష్ణ చైతన్య
తండ్రి ఆంజనేయులు వయస్సు 32 సం.లు

పై ఇద్దరి అడ్రస్సు :
కొత్తమామిడిపాలెం గ్రామం ఒంగోలు మండలం ప్రకాశం జిల్లా.

మీరు పై కేసులో 4 మరియు 5 జె.డి.ఆర్లు అయి ఉండగా షెడ్యూలు ఆస్తి సేల్ కొరకు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ ఉద్దేశపూర్వకముగా తీసుకొనుట లేదని కోర్టువారికి తెలుపగా శ్రీయుత కోర్టువారు ఈ దిన పత్రికద్వారా మీకు నోటీసు పంపవలసినదిగా ఆదేశించియున్నారు. పై కేసు తే21-11-2023 దిన వాయిద అయి ఉన్నది. మీరు తే21-11-2023 ది ఉదయం 10:30 ని.లకు కోర్టువారియెదుట స్వయముగాగాని, న్యాయవాది ద్వారాగాని హాజరు కావలసినది, లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

స్థలం: ఒంగోలు
తేది : 06-11-2023 ఇట్లు

యం.ఎ.శేషాచార్యులు
డి. హెచ్.ఆర్ తరపు న్యాయవాది
ఒంగోలు

'బాబు ష్యూరిటీ'తో భరోసా

ప్రజాశక్తి-దర్శి

టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు మినీ మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలు భరోసా అని, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని మండల పార్టీ అధ్యక్షులు చిట్టే వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలంలోని వెంకటాచలంపల్లి గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం టీడీపీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో టీడీపీ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు గొర్రె సుబ్బారెడ్డి, వెలుగొండారెడ్డి, క్లష్టర్ ఇన్‌చార్జులు అంకయ్య, సందు రామయ్య, అంకాల వెంకటేశ్వర్లు, సుబ్బారావు, అనంత కృష్ణయ్య, సాంబయ్య, అంజి తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

ప్రకాశం జిల్లా కొండెపి మండలం పెద్ద కండ్లగుంట గ్రామానికి చెందిన కల్లూరి మల్లికార్జునరావు తండ్రి నాగేశ్వరరావుకు సంబంధించి ప్రకాశంజిల్లా సింగరాయకొండ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్టర్ కాబడిన డాక్యుమెంట్ నెం.143/2006రు పెద్దకండ్లగుంట గ్రామస్థురాలు కాకర్ల లక్ష్మి దేవమ్మ భర్త వెంకటసుబ్బయ్య రాసి ఇచ్చిన స్థిరాస్థి సెటిల్మెంట్ ఒరిజినల్ డాక్యుమెంట్ పెద్ద కండ్లగుంట నుంచి కొండెపి కి ఆటోలో ప్రయాణం చేస్తుండగా పోయినది. ఈ డాక్యుమెంట్ ఎవరికైనా దొరికినచో ఈ క్రింది చిరునామాకు తెలియజేయ వలసినదిగా కోరుచున్నాము.

ఇట్లు
కల్లూరి మల్లికార్జునరావు
తండ్రి నాగేశ్వరరావు
పెద్ద కండ్లగుంట (గ్రామం)
కొండెపి(మండలం)
ప్రకాశం జిల్లా
సెల్ నెం: **9000318138**

డాక్యుమెంట్స్ పోయినవి

మా క్లయింటు అయిన కొమ్ము మెర్సీ విజయ W/o. లేటు కొమ్ము ప్రభుదాస్, డోర్ నెం. 27 – 47–932, బలరాం కాలనీ, 2వ లైను, ఒంగోలు, ప్రకాశం జిల్లా. మా క్లయింటు ఒంగోలు లో కోర్టు సెంటర్ నందు జిరాక్స్ తీసుకోవాడనికి వచ్చినప్పుడు కోర్టు సెంటర్లో డాక్యుమెంట్ ఉన్న కవర్ పోయినవి. డాక్యుమెంటు నెం.601/1973 (సర్వే నెం. 117–3) మరియు 552/1997 (సర్వే నెం.116–3) నేకునంబాద్ (గ్రామము), చీమకుర్తి మండలమునకు సంబంధించిన డాక్యుమెంట్స్ పోయినవి. కావున సదరు డాక్యుమెంట్స్ ఎవరికి అయినా దొరికినయెడల ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

ఇట్లు
P.M.శ్రీధర్,
అడ్వకేట్,
గోల్డెన్ టవర్స్,
జిల్లా కోర్టు మెయిన్ గేట్ ఎదురు,
ఒంగోలు,
సెల్: **8019189189**

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్ : Opp.చుండూరు పెట్రోల్ బంక్, అద్దంకి బస్టాండ్, ఒంగోలు.
- బంగ్లారోడ్డు, భాష్యం స్కూల్ దగ్గర, అద్దంకి-523201
-#6/97&98, వార్డు నెం.6, ఎన్టీఆర్ విగ్రహం, నాయుడు వీధి, దోర్నాల బస్టాప్ వద్ద, మార్కాపురం. ఫోన్ : 9492934845

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-11-2023 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 1200.00 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
Cell : 8008812798

OFFICE OF THE RECOVERY OFFICER - II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam -530020

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)

RC/742/2017 in OA/428/2014 **Dt. 12-12-2022**

Bank of Baroda, Ongole Branch, Prakasam District
Versus
M/s. Sri Surya Enterprises & others

To

(CD 1) M/s. Sri Surya Enterprises, Rep by its Prop Sri Gera Dasu, S/o. Chinakotayya, D.No. 20-1-163, Bandla Mitta, Ongole, Prakasam Dist.
(CD 2) Sri Gera Dasu, S/o. Chinakotayya, D.No. 20-1-163, Bandla Mitta, Ongole, Prakasam Dist.
(CD 3) Sri Nattala Prasada Rao, S/o. Punnaiah, D.No. 1-1-41, Ambedkar Street, Mamidipalem, Ongole, Prakasam District.
(CD 4) Sri Sunkara Vijaya Kumar, S/o. Abraham, Christianpalem Prenamitta Village, Santhanuthalapadu Mandal, Ongole, Prakasam District.
(CD 5) Mrs. Limgamgunta Tirumala Bhavani, W/o. Ch. Sri Hari Rao, Flat No. T5, Madhu Towers, Opp. Natu Babu Rao Park, Santhapeta, Ongole, Prakasam District.
(CD 6) Sri Swarna Prasad, S/o. Late John, D.No. 1-1-41, Ambedkar Street, Mamidipalem, Ongole, Prakasam District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, **DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM in OA/428/2014** an amount of **Rs. 51,26,231/-** by deducting an amount of **Rs. 15,57,000/-** realized on 17-11-2014 is due against you together along with future **interest @ 13.75% per annum** with half yearly rests on the above said amount **from 08-07-2014** till realization and costs has become due against you (Jointly and severally/ Fully/ Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

4. You are hereby ordered to appear before the undersigned **on 04/12/2023 at 10.30 a.m.** for further proceedings.

5. In addition to the sum aforesaid you will be liable to pay :

a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.

b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date : 12-12-2022

(B.N.S.V.S.K.Bangarraju)
Recovery Officer

ముళ్ల కంపతో మూసుకుపోయిన రోడ్డు

వీరాయిపాలెం రోడ్డు బాగు చేయాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పంచాయతీ పరిధిలోని వీరాయిపాలెం గ్రామానికి వెళ్లే రహదారి మధ్యలో తీగలేరు కాలువ ఉంది. ఆ కాలువ కట్ట మీదుగా గ్రామానికి వెళ్లాల్సి ఉంది. అయితే ఆ కట్టకు ఇరువైపులా ముళ్ల చెట్లు పెద్దగా పెరిగి దారి ముసుకోపోయింది. దీంతో వాహన చోదకులు ప్రమాదాలకు జరుగుతున్నారు. రాత్రులందూ వెళ్లాలంటే కంపచెట్లకు తగులుతూ గాయాలపాలవుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి చెట్లను తొలగించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ప్రజాశక్తి-దర్శి

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఆ పథకాల గురించి ప్రజలకు వివరించాలని ఎంపీడీఓ కుసుమకుమారి అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలు, అందుతున్న విధానాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి భవిష్యత్తులో అవసరాలు గుర్తించి ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు అందరికీ అందే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ శోభన్‌బాబు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

డివైఎఫ్ఐ జెండా ఆవిష్కరణ

దర్శి : డివైఎఫ్ఐ సంఘం నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతోందని ఆ సంఘ జిల్లా అధ్యక్షులు కేవీ పిచ్చయ్య అన్నారు. సోమవారం డీవైఎఫ్ఐ 46వ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని, వాటిని తిప్పి కొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటరావు, షేక్ పీరా సాహెబ్, కళ్యాణ్ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం లారీ బోల్తా...

ఒకరు మృతి.., పలువురికి గాయాలు

ప్రజాశక్తి-కొండపి

రేషన్ బియ్యంతో వస్తున్న లారి అదుపు తప్పి రోడ్డుపక్కన పడిపోవడంతో ఒక వ్యక్తి మృతి చెందగా పలువురికి తీవ్రగాయాలు అయిన సంఘటన మండలంలోని తాటాకులపాలెం సమీపంలోని మలుపువద్ద సోమవారం చేసుకుంది. కొండపి ఎస్ఐ వై.నాగరాజు తెలిపిన వివరాల మేరకు చీమకుర్తి ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి రేషన్ దుకాణాలకు బియ్యాన్ని తీసుకొని వస్తున్న లారి తాటాకులపాలెం సమీపంలోని ఓ మలుపులో అధిక వేగంగా రావడంతో అదుపు తప్పి రోడ్డు పక్కన వ్యవసాయ భూమిలో పడిపోయింది. అందులో ఉన్న కూలీలకు పలువురికి తీవ్ర గాయాలు కాగా చీమకుర్తి గ్రామానికి చెందిన చిట్టిపోయిన రామ హనుమంతు(33) అనే వ్యక్తి బియ్యం బస్తాల క్రిందపడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కొండపి ఎస్ఐ సంఘటన స్థలానికి చేరుకొని గాయాలు పాలైన క్షతగాత్రులను కొండపి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అందులో ఇరువురు పరిస్థితి అందోళన కరంగా ఉండడంతో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. మిగిలిన వారికి కొండపి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. మృత దేహానికి శవపంచనామ నిర్వహించి కేసు నమోదు చేశారు. కొండపి తహశీల్దారు పి.సింగరావు జరిగిన సంఘటన స్థలానికి చేరుకొని రేషన్ బియ్యం వివరాలను

బోల్తా పడిన లారీని పరిశీలిస్తున్న తహశీల్దారు పి.సింగారావు

సేకరించారు. ఈ బియ్యం ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి తీసుకొస్తున్నవేనా..అని ఎంఎల్ఎస్ పాయింట్ డిడి, అదికారులు పరిశీలించి వివరాలు సేకరించారు. కొండపి మండలంలోని నెన్నూరుపాడు, చవటపాలెం, తాటాకులపాలెం, జాళ్లపాలెం, కోయవారిపాలెం రేషన్ షాపులకు బియ్యం పంపించగా నెన్నూరుపాడు, చవటపాలెంలో ఉన్న షాపులకు సరుకులు దించి, తాటాకులపాలెం, జాళ్లపాలెం, కోయవారిపాలెం షాపులకు దించేందుకు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. లారిలో బియ్యం 64 క్వింటాలు, 50 కేజీలు గోదుమపిండి ఉందని తెలిపారు.

2024 ఎన్నికల్లో టిడిపి విజయం తథ్యం

రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధనరావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రానున్న 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించటం తథ్యమని, నారా చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి కావటం ఖాయమని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు తెలిపారు. టిడిపి అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు జనం కోసం జనార్ధన్ బాబు ష్యూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమం సోమవారం సాయంత్రం కొప్పోలు గ్రామంలో నిర్వహించారు. కొప్పోలు చేరుకున్న దామచర్ల జనార్ధన్‌రావుపై మహిళలు హారతులిచ్చి పూలు చల్లి స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్‌రావు ఇంటింటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు, గత ప్రభుత్వంలో అభివద్ధి చేసిన పనుల కరపత్రాలను పంపిణీ చేశారు. జగన్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ జగన్ పాలనలో సర్వనాశనమైన రాష్ట్రం యథాస్థితికి చేరుకోవాలంటే రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిందేనని తెలిపారు. నాలుగున్నర ఏళ్లలో జగన్ ప్రభుత్వం తీసుకున్న ప్రతి నిర్ణయంపై రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజానీకం తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం

దామచర్లకు హారతులిచ్చి స్వాగతం పలుకుతున్న మహిళలు

చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో వ్యవస్థలన్నీ మళ్లీ బాగుపడాలంటే అందరూ కలసి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కొఠారి నాగేశ్వరావు, క్లస్టర్ ఇన్‌చార్జ్ షేక్ కపిల్ బాషా, 9, 10 డివిజన్ అధ్యక్షులు వడ్లమూడి మునీంద్ర, వీరగంధం శ్రీనివాసులు, బోడపాటి హరిబాబు, నడిపినేని భాస్కర్, కాట్రగడ్డ రఘు, గోనుగుంట సుబ్బారావు, మైనేని రాము, ఉన్నం నరసింహారావు, కాట్రగడ్డ వెంకట రామయ్య, నిమ్మగడ్డ రమేష్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

ఉరేసుకొని కూలీ మృతి

ప్రజాశక్తి-కొండపి

బ్యారన్ టైరుకు ఉరివేసుకొని రాజమండ్రి కూలీ మృతి చెందిన సంఘటన మర్రిపూడి మండలం వెంకటకృష్ణాపురం గ్రామంలో పొగనారు దొడ్డి దగ్గర చోటు చేసుకుంది. మర్రిపూడి ఏఎస్ఐ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన మందపాటి గంగరాజు సన్నాఫ్ బాబురావు(35) అనే వ్యక్తి వెంకటకృష్ణాపురంలో ఉన్న పొగాకు మడుల పనుల నిమిత్తం జీతానికి వచ్చాడు. పొగనారుదొడ్డి పక్కనే ఉన్న బ్యారన్‌లో నివాసం ఉంటూ పనిచేసుకుంటున్నాడు. సోమవారం ఉదయం బ్యారన్ యజమాని తలుపు తీయగానే గంగరాజు టైరుకు ఉరివేసుకొని ఉన్నాడు. వెంటనే మర్రిపూడి పోలీసు స్టేషన్‌కు సమాచారం ఇవ్వడం జరిగింది. ఏఎస్ఐ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పంచనామ నిమిత్తం పంపించడం జరిగింది. కుటుంబ కలహాలతో మనస్తాపం చెంది ఉరివేసుకున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

ప్రమాదంలో గాయపడ్డ చేబ్రోలు కృపయ్య

అదుపుతప్పి కారును ఢీకొన్న బైకు

దంపతులకు గాయాలు

ప్రజాశక్తి-తర్లుపాడు

బైకు అదుపుతప్పి కారును ఢీకొన్న సంఘటనలో దంపతులు గాయాల పాలయ్యారు. ఈ సంఘటన తర్లుపాడు-మార్కాపురం రహదారిలో సోమవారం చోటుచేసుకుంది. మార్కాపురం మండలం, బొందలపాడు గ్రామానికి చెందిన చేబ్రోలు కృపయ్య, కాశమ్మ దంపతులు, మార్కాపురం వైద్యం నిమిత్తం వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తున్న క్రమంలో తర్లుపాడుకు రెండు కిలోమీటర్ల దూరంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. కృపయ్య బైక్ నడుపుతున్న సమయంలో రోడ్డుమార్జిన్ గుంతలో దిగి, తిరిగి రోడ్డు ఎక్కుతుండగా ఎక్స్‌లేటర్ రైజింగ్ పెరిగి, ఎదురుగా వస్తున్న కారును ఢీకొంది. ఈ ప్రమాదాన్ని తప్పించబోయిన కారు పక్కనే ఉన్న గుంతలోకి దూసుకుపోయింది. ప్రమాదంలో కారులోని వారికి ఎటువంటి గాయాలు కాలేదు. బైక్‌పై వస్తున్న కృపయ్యకు రెండు కాళ్లు విరుగగా, భార్య కాశమ్మకు స్వల్ప గాయాలయ్యాయి. అటుగా వెళుతున్న వాహనదారులు 108 వాహనానికి సమాచారం అందించడంతో క్షతగాత్రులను మార్కాపురం జిల్లా వైద్యశాలకు తరలించారు.

స్వాధీనం చేసుకున్న నాటు సారాతో ఎస్ఐ సురేష్

నాటు సారా స్వాధీనం

వేటపాలెం: నాటు సారా అక్రమంగా రవాణా చేస్తున్న ముగ్గురు నిందితులను సోమవారం అదుపులోకి తీసుకున్నట్లు వేటపాలెం ఎస్ఐ జి సురేష్ తెలిపారు. నిందితుల వద్ద నుంచి 600 కేజీల నల్లబెల్లాలని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ సంఘటన మండల పరిధిలోని చల్లారెడ్డిపాలెం, అక్కయ్యపాలెం పంచాయతీల మధ్య గ్రామ శివారులో ఆదివారం మధ్యాహ్న సమయంలో వేటపాలెం ఎస్ఐ సురేష్ తెలిపిన వివరాల మేరకు దేశాయిపేట గ్రామంలోని యానాది సంఘం వద్దకు చేరుకుని ప్రభుత్వ నిషేధిత నాటుసారాయిని అమ్ముతున్న చీరాల రాంనగర్‌కు చెందిన దేవర రంజిత్ కుమార్ అతనిత పాటు మరొక ఇద్దరినీ అదుపులోనికి తీసుకున్నారని, వారి నుంచి 4 లీటర్ల నాటుసారాయిని, తయారీకి ఉపయోగించే నల్లబెల్లం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడాలి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సమావేశంలో మాట్లాడుతున్నదామచర్ల జనార్ధన్‌రావు

వైసిపి ప్రభుత్వ అరాచక పాలనకు చరమ గీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సోమవారం దామచర్ల జనార్ధన్‌రావు అధ్యక్షతన 'నా బూత్ – నా బాధ్యత' కార్యక్రమం సోమవారం జరిగింది. ఒంగోలు నగరంలోని క్లస్టర్ 3, 5 పరిధిలోని సభ్యుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనార్ధన్‌రావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకులు, నమ్మకమైన వ్యక్తులను గుర్తించి వారిని ఒక బూత్ కు బాధ్యులుగా నియమించామన్నారు. మీ ఓటు హక్కు ఎక్కడ ఉందో. అక్కడ వారిని బాధ్యులుగా ఉంచినట్లు తెలిపారు. బూత్ పరిధిలోని డివిజన్ అధ్యక్షులు, బూత్ ఇన్‌చార్జి, సెక్షన్ ఇన్‌చార్జిల మధ్య ఏమైనా చిన్న చిన్న సమస్యలు గాని, బేధాభిప్రాయాలు ఉంటే సర్దుబాటు చేసుకొని ముందుకు నడవాలని సూచించారు. కార్యక్రమంలో పరిశీలకులు వినుకొండ, వైవి సుబ్బారావు, మంత్రి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, బండారు మదన్, దాచర్ల వెంకట రమణయ్య, మొలకలపల్లి అజయ్ బాబు, నామా వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ సంద్రపాటి వర్డ్స్ వర్ధ్ పాల్గొన్నారు.

శింగరాయకొండలో భారీ వర్షం

98.6 మిల్లిమీటర్లు నమోదు

ప్రజాశక్తి-శింగరాయకొండ

మండలంలో సోమవారం తెల్లవారుజాము నుంచి సోమవారం మధ్యాహ్నం వరకు భారీ వర్షం నమోదయింది. తెల్లవారుజామున వర్షం భారీగా రావడంతో 98.6 మిల్లీమీటర్ల వర్షం నమోదవడం జరిగింది. దాదాపు పది సెంటీమీటర్ల వర్షం రావడంతో బైరేగి మన్యంలోని డ్రైనేజీ సమస్య కారణంగా ఓ గృహంలోకి నేరుగా వర్షపు నీరు చేరి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న ఆటస్థలం వర్షపు నీటితో చెరువుల మారిపోయింది. గ్రామ పంచాయతీలోని ప్రధాన రహదారి సాయిబాబా గుడి నుంచి పాకల రోడ్డు వరకు వర్షపు నీటితో అధ్వానంగా తయారవడంతోపాటు. రాకపోకలు తీవ్రంగా భారీ వాహనాలు ఉండడంతో రోడ్డంతా గుంటలమయం అయిపోయింది. సోమవారం మధ్యాహ్నం వరకు ఎడతెరిపి లేకుండా వర్షం

భారీ వర్షంతో ఇంట్లోకి వెళ్లిన వర్షపునీరు

రావడంతో చెరువులకు కొంతమేర నీరు చేరి వరి సాగు చేసుకునేందుకు రైతులు సిద్ధమయ్యారు. బంగాళాఖాతం ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో వర్షం అధికంగా ఉండడంతో పాటు అలల తాకిడి ఉండడంతో మత్స్యకారులు సముద్ర వేట నిలిపివేశారు.

ప్రజా సమస్యలే సిపిఎం అజెండా

జీబు జాతాలో మాట్లాడుతున్న సిపిఎం నేత కోటేశ్వరరావు

ప్రజాశక్తి - బాపట్ల

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండాగా సిపిఎం ప్రజారక్షణ భేరీ నిర్వహిస్తున్నట్లు సిపిఎం సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో ప్రజారక్షణ భేరి జీపు జాత ప్రచారంలో భాగంగా సోమవారం వివిధ గ్రామాల్లో జాతా నిర్వహించారు. బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాల్లోని గ్రామాలలో ప్రజా సమస్యలు పట్టించుకోకుండా ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఈనెల 15న విజయవాడలో భారీ బహిరంగ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. దేశంలో, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు ప్రజలందరినీ కలవర పెడుతున్నాయని అన్నారు. సిపిఎం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా రక్షణభేరి బస్సు యాత్ర ఈనెల 8న పట్టణానికి చేరుకుంటుందని అన్నారు. బాపట్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని అధికార పార్టీ నేతలు, అధికారులు గొప్పలు చెప్పుకుంటూ ప్రచారం చేయటం విడ్డూరంగా ఉందన్నారు. దోమలు దగ్గరనుండి త్రాగునీరు, డ్రైనేజిల నిర్వహణ, ప్రజల ఆరోగ్యాలు కాపాడటంలో పూర్తిగా విఫలం అయ్యారని అన్నారు. అభివృద్ధి పేరుతో పట్టణ ప్రజలపై ఇంటి పన్నులు భారం పెంచారని అన్నారు. కనీస సదుపాయాలు కల్పించటంలో విఫలమయ్యారని అన్నారు. జగనన్న కాలనీల్లో అప్పులు చేసి ఇళ్ళు కట్టుకున్న లబ్దిదారులకు నివాసానికి అనుకూలంగా రోడ్లు, డ్రైనేజి, మంచినీరు, విద్యుత్ తక్షణం ఏర్పాటు చేయాలన్నారు. దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని కోరారు. డెంగ్యు, మలేరియా నుండి ప్రజలను కాపాడాలని కోరారు. జగనన్న కాలనీల్లో వాటర్ ట్యాంకులు నిర్మించాలని కోరారు. ప్రజలపై పన్నులను తగ్గించాలిని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నేతలు వై భాస్కరరావు, కె నాగేశ్వరరావు, వై శ్రీనివాసరావు, టి సుభాషిణి, కె శరత్, వై శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కూచిపూడిలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం నేతలు

అద్దంకి : ప్రజా రక్షణ, సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం అంశాలతో రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో బస్సు జాతాలు నిర్వహిస్తున్నట్లు సిపిఎం కార్యదర్శి తంగిరాల వెంటేశ్వర్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రానికి చేస్తున్న అన్యాయాన్ని ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు. స్థానిక సుందర యుభవంలో విలేకరులతో సోమవారం మాట్లాడారు. గత నెల 30న కర్నూలు జిల్లా ఆదోనిలో ప్రారంభమైన బస్సుయాత్ర నేడు అద్దంకి పట్టణానికి వస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు భవాని సెంటర్లో బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సభలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎంఎల్ఎ ఎంఎ గఫూర్, సిపిఎం రాష్ట్ర నాయకులు డి రమాదేవి, రైతు సంఘం రాష్ట్ర నాయకులు కె ప్రభాకరరెడ్డి, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య పాల్గొంటారని తెలిపారు.

రేపల్లె : సీపీఎం ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర జిల్లాలో 7, 8తేదీలో పర్యటిస్తుందని సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ తెలిపారు. బస్సు యాత్రలో ప్రజలు పాల్గొని జయప్రదం కోరుతూ పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారం కోసం, రాష్ట్రంలో అసమానతలు లేని అభివృద్ధి కోసం సిపిఎం నిర్వహిస్తున్న బస్సు యాత్రలు కర్నూలు జిల్లా నుండి బయలుదేరిందని తెలిపారు. ఈనెల 15న విజయవాడ చేరుతుందని తెలిపారు. 8న సాయంత్రం 5గంలకు వేమూరు నియోజవర్గం భట్టిప్రోలుకు బుధవారం వస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో రేపల్లె నియోజకవర్గం పరిధిలో వామపక్షవాదులు, సమస్యలున్న ప్రజలు అర్జీలు రూపంలో బస్సుయాత్ర సందర్భంగా జరిగే బహిరంగ సభలో పాల్గొనాలని కోరారు. ఈ బస్ యాత్రలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్, రాష్ట్ర నాయకురాలు ఎస్ పుణ్యవతి, సిపిఎం రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు డి రమాదేవి, ఇతర కార్మిక, విద్యార్థి, యువజన, మహిళ సంఘాల నేతలు పాల్గొంటారని తెలిపారు. పోస్టర్స్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఎం రేపల్లె నాయకులు కె రమేష్, కె ఆశీర్వాదం, కెవి లక్ష్మణరావు పాల్గొన్నారు.

భట్టిప్రోలు (అమృతలూరు) : ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం చేపట్టిన ప్రజా రక్షణ భేరి బస్సు యాత్ర కర్నూలు నుండి ప్రారంభమై ఈనెల 8న భట్టిప్రోలు చేరుకుంటుందని సిపిఎం మండల కార్యదర్శి బి అగస్టీన్ తెలిపారు. బస్సు యాత్రను విజయవంతం చేయాలని కోరుతూ అమృతలూరు మండలం కూచిపూడిలో కరపత్రాలు సోమవారం పంపిణీ చేశారు. సాయంత్రం ఐదు గంటలకు ప్రభాస్ సెంటర్ లో జరిగే బహిరంగ సభకు ప్రజలు వివిధ సమస్యలపై అర్జీలతో రావాలని కోరారు. బస్సు యాత్రలో సిపిఎం కేంధ్రకమిటి సభ్యులు ఎంఎ గఫూర్, రాష్ట్రనాయకురాలు ఎస్ పుణ్యవతి, డి రమావేది, జిల్లా కార్యదర్శి గంగయ్య పాల్గొంటారని తెలిపారు.

రేపల్లెలో సిపిఎం పోస్టర్ ఆవిష్కరిస్తున్న మణిలాల్

విలేకర్ల సమావేశంలో సిపిఎం కార్యదర్శి తంగిరాల

తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు

పంచాయతీ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - ఇంకొల్లు

స్థానిక పంచాయతి కార్మికులకు పెండింగ్‌లో ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలని కోరుతూ తహశీల్ధారు కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ధర్నా నుద్దేసించి సిఐటియు మండల కార్యదర్శి నాగండ్ల వెంకట్రావు మాట్లాడారు. పంచాయతి కార్మికుల జీతాలను అధికారులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. కార్మికులకు రావాల్సిన జీతాలను నేటికి ఇవ్వలేదని అన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై తహశీల్ధారు వెంటనే స్పందించి న్యాయం చేయాలని కోరారు. ఎంపిడిఓను కలిసినప్పటికి తన పరిధిలో లేదని, తానేమీమి చేయలేనని తేల్పి చెప్పారని అన్నారు. ఇఓ మోహన్‌బాబుపై చట్టపరమైన చర్యలు తీసుకొని నిధులు రాబట్టాలని వెంకట్రావు డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కార్యాలయంలో అందజేశారు. ధర్నాలో పంచాయితీ కార్మికులు జి సత్యానందం, పి వెంకటేశ్వర్లు, కాలేబు, రంగారావు, గిరి, పోలయ్య, సుబ్బారావు, నాగరాజు పాల్గొన్నారు. అయితే నిధుల దుర్వినియోగం అభియోగాలపై విచారణ చేసిన జిల్లా ఉన్నతాధికారులు పంచాయితీ కార్యదర్శి మోహన్‌బాబును సస్పెండ్ చేశారు.

ఉపాధ్యాయుడు రత్నబోస్‌కు సిపిఎం నేతల నివాళి

విశ్రాంత ఉపాధ్యాయుడు మృతి

ప్రజాశక్తి - రేపల్లె

పట్టణంలోని 20వార్డులో నివసిస్తున్న రిటైర్డ్ ఉపాధ్యాయుడు, దళిత సామాజిక నేత మార్పు రత్నబోస్ (75) ఆదివారం రాత్రి మృతి చెందారు. సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్, ఇతర సిపిఎం నేతలు సందర్శించి పూలమాల వేసి సంతాపం తెలిపారు. ఉపాధ్యాయుడిగా పనిచేయటంతో పాటు, సామాజిక ఉద్యమాలాలో గత కొంతకాలంగా రేపల్లె అంబేద్కర్ భవనం కేంద్రంగా నిర్వహించే కార్యక్రమాల్లో కీలకంగా పనిచేసిన రత్నబోసు మృతి చెందడం బాధాకరమని అన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మార్పు రత్నబోస్ మృతి పట్ల యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు, ప్రముఖ వ్యాపారవేత్త మోపిదేవి శ్రీనివాసరావు, పలువురు నాయకులు సంతాపం ప్రకటించారు.

కాపు సంఘం నేతలకు ఘన సన్మానం

కాపులు ఐక్యంగా పోరాడాలి

ప్రజాశక్తి - బాపట్ల

హక్కులను కాపాడుకోవాలని కాపులు ఐక్యతతో పోరాడాలని కాపు సంక్షేమ సేన జిల్లా అధ్యక్షులు పర్వతరెడ్డి అనిల్ కుమార్ అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో కాపు సంక్షేమ సేన ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కాపు జాతి హక్కుల సాధనకు కృషి జరగాలన్నారు. బాపట్ల, రేపల్లె, వేమూరు నియోజకవర్గాల కాపు యువజన విభాగం అధ్యక్షులు కూనపరెడ్డి శ్రీనివాస్, పర్వతరెడ్డి అనిల్ కుమార్‌ను బాపట్ల కాపు సంఘం నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో జికె నాయుడు, విష్ణుమొలకల చంద్రమోహన్, ఇమ్మడిశెట్టి అయ్యప్ప, మురళి పాల్గొన్నారు.

సిపిఎం వినతితో వేమూరుకు ఆర్టీసీ సౌకర్యం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

జిల్లా కేంద్రం బాపట్ల నుండి నియోజకవర్గ కేంద్రం వేమూరుకు సరైన బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని కోరుతూ గత నెల 13న వేమూరులో జరిగిన జగన్ అన్నకు చెబుదాం కార్యక్రమంలో సిపిఎం నాయకులు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో స్పందించిన కలెక్టర్ ఆర్టీసీ యాజమాన్యంతో చర్చించారు. బాపట్ల నుండి వేమూరుకు రోజుకు రెండు ట్రిప్పులు బస్సు నడిచే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈనెల 7న మంగళవారం నుండి బస్సు సర్వీస్ ప్రారంభం కానుందని తెలిపారు. బాపట్ల నుండి కర్లపాలెం, చెరుకుపల్లి, భట్టిప్రోలు, కొల్లూరు నుండి వేమూరుకు బస్సు నడవనుంది. ఉదయం 6.30గంటలకు బాపట్లలో బయలుదేరి 8.30కి వేమూరు చేరుకుంటుంది. 9లకు వేమూరులో బయలుదేరి 11లకు బాపట్ల చేరుతుంది. అలాగే సాయంత్రం 3.30కి బాపట్లలో బయలుదేరి 5.30కు వేమూరు చేరుతుంది. 6లకు వేమూరులో బయలుదేరి 8లకు బాపట్ల చేరుకుంటుందని కలెక్టర్‌కు విన్నవించిన సిపిఎం నాయకులు బి అగస్టీన్, బి సుబ్బారావు తెలిపారు. ఈ మేరకు బాపట్ల ఆర్టీసీ డిపో యాజమాన్యం నుండి ఉత్తర్వులు లభించినట్లు పేర్కొన్నారు. బాపట్ల నుండి భట్టిప్రోలుకు రూ.50, వెల్లటూరుకు రూ.55, దూనేపూడి, కొల్లూరుకు రూ.60, వేమూరుకు రూ.70చొప్పున టిక్కెట్టు ధరలు నిర్ణయించినట్లు తెలిపారు. వేమూరు, కొల్లూరు, భట్టిప్రోలు ప్రజలు బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బస్సు సమస్యను కలెక్టర్‌కు వివరిస్తున్న సిపిఎం నేతలు

ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం

ప్రజాశక్తి - బాపట్ల

ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్ విజయమ్మ తెలిపారు. కలెక్టరు పి రంజిత్ బాషా సూచనల మేరకు స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో ప్రభుత్వ ఉద్యోగులకు వైద్య పరీక్షలు సోమవారం నిర్వహించారు. శిబిరంలో హృద్రోగ, స్త్రీల వైద్యం, న్యూరాలజీ, క్యాన్సర్, కంటి వైద్యం, ఊపిరితిత్తులు వ్యాధితోపాటు 11విభాగాల వైద్య నిపుణులు వైద్య పరీక్షలు చేశారు. శిబిరంలో 102మందికి ఈసీజీ పరీక్షలు చేశారు. అవసరమైన వారికి రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిఇఓ రామారావు, టిపిఓ లక్ష్మి, డిసిహెచ్ఎస్ శేషుకుమార్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి వెంకటేశ్వర్లు, ఎఫ్‌డిపి నోడల్ అధికారి బ్రహ్మం పాల్గొన్నారు.

ఉద్యోగులకు కంటి పరీక్షలు చేస్తున్న డాక్టర్ అమృతపాణి

ఎంఇఓకు బంద్ నోటీసులు ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నేతలు

8న విద్యాసంస్థల బంద్

ప్రజాశక్తి - భట్టిప్రోలు

విశాఖ ఉక్కు ప్రైవేటుకరణ వ్యతిరేకిస్తూ, కడప ఉక్కును స్థాపించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ, విద్యార్థి సంఘాలు చేపట్టిన విద్యాసంస్థల బంద్‌కు సహకరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి మనోజ్ కోరారు. ఈనెల 8న రాష్ట్రవ్యాప్తంగా విద్యా సంస్థల జరగుతుందని సోమవారం ఎంఈఓ దేవరాజుకు వినతి పత్రం అందజేశారు. చతిస్‌ఘడ్‌లో జరుగుతున్న ఎన్నికల ప్రచార సభలో కేంద్రమంత్రి అమిత్ షా అక్కడ పరిశ్రమను ప్రైవేటు కరణ చేయడం లేదని, ప్రభుత్వమే నిర్వహిస్తుందని ప్రకటించారని గుర్తు చేశారు. అదే తరహాలో విశాఖ ఉక్కు కూడా ప్రైవేటీకరణ చేయడంలేదని ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి విశాఖ ఉక్కు పరిరక్షణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జగదీష్ ఉన్నారు.

నేడు ఏలూరి మహా పాదయాత్ర

ప్రజాశక్తి- ఇంకొల్లు

టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మహా పాదయాత్ర నేడు జరగనున్నట్లు క్యాంపు కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. చిన్నగంజాం మండలం గుణసపూడి గ్రామంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్నం నుంచి ఇంకొల్లు మీదుగా పావులూరు ఆంజనేయస్వామి గుడి వరకు పాదయాత్ర ఉంటుందని తెలిపారు.

ప్రజాశక్తి 5
మంగళవారం 7 నవంబర్ 2023

ప్రజారక్షణ భేరి సభను జయప్రదం చేయండి

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల

కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-కొండపి

నవంబర్ 15న విజయవాడలో జరిగే సిపిఎం ప్రజా రక్షణ భేరి సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు పిలుపునిచ్చారు. సోమవారం కొండపి బస్టాండ్ సెంటర్లో అమరుల స్తూపం వద్ద ప్రచారభేరి కరప్రతాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రానికి తీవ్ర ద్రోహం చేస్తున్న మోడీకి వైసిపి, టిడిపి జనసేన పార్టీలు మద్దతు పలకటం దుర్మార్గమని అన్నారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం మూడు పార్టీలు కట్టగట్టుకుని మోడీకి భజన చేస్తున్నాయని విమర్శించారు. సిపిఎం మండల కార్యదర్శి కెజి మస్తాన్ మాట్లాడుతూ నవంబర్ 7న కొండపి బస్టాండ్ సెంటర్లో ప్రజా రక్షణ భేరి సభ ఉదయం 9 గంటలకు జరుగుతుందని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు ముప్పరాజు చిన్నబ్రహ్మయ్య, గడ్డం వందనం, అంగలకుర్తి సూరిబాబు, రూబెన్ పాల్గొన్నారు.

వర్షంతో రైతాంగానికి ఊరట

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండలంలో ఆదివారం నుంచి పడుతున్న తేలికపాటి వర్షంతో రైతాంగం ఊరట చెందుతోంది. మండలంలో ఈ ఏడాది ఖరీఫ్‌లో గత సంవత్సరం కన్నా తక్కువ విస్తీర్ణంలో మిర్చి, మినుము, పత్తి, మాగాణి, పొగాకు తదితర పంటలన్నీ కలిపి 1200 ఎకరాల్లో సాగు చేశారు. లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టారు. నీరు లేక, వర్షం పడక పంటలు ఎండు ముఖం పట్టాయి. దీంతో రైతాంగం ఆందోళనకు గురయ్యారు. పది రోజుల్లో వర్షం పడకపోతే పెట్టిన పెట్టుబడి ఒక్క రూపాయి కూడా రాదని ఆవేదన చెందారు. రబీ సాగుకు పొలం దున్ని బలం మందులు ఎదబెట్టారు. వర్షం కోసం ఎదురుచూస్తున్నారు. మొన్నటివరకు వర్షం జాడ కనిపించక పోవడంతో రబీసాగు కూడ ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఆదివారం నుండి పడుతున్న చిరుజల్లులతో కూడిన వర్షం మిర్చి, పొగాకు, మినుము, పత్తి తదితర పంటలు ఎండుతున్న సమయంలో కొంతమేర జీవం పోయడంతో రైతాంగం ఊపిరి పీల్చుకున్నారు. ఈ వర్షం రబీసాగుకు కొద్దిమేర అనుకూలంగా ఉంటుందని రైతులు తెలిపారు. పశువులకు కూడా పశుగ్రాసం కొరత కొంతమేర తీరుతుందని పశుపోషకులు తెలిపారు. ఈ వర్షంతో రబీసాగుకు రైతాంగం సిద్ధమవుతున్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కారమే లక్ష్యం

ఎస్‌పి మలికగర్గ్

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

ప్రజల నుండి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులను పరిష్కరించేందుకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ మల్లికగర్గ్ పోలీసు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు వారి సమస్యలను ఎస్పీకి విన్నవించుకున్నారు. ఎస్పీ ఫిర్యాదుదారుల అర్జీలను స్వీకరించి, వారితో ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యల పూర్వాపరాలను అడిగి తెలుసుకున్నారు. స్పందన కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ వివాదాలు, జాబ్ మోసాలు మరియు ఇతర సమస్యల గురించి ప్రజలు వినతులు ఇచ్చారు.

స్పందనలో వచ్చిన ఆయా ఫిర్యాదులపై ఎస్పీ సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి.. వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి పిర్యాదుదారులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు.

స్పందన ఫిర్యాదుల్లో కొన్ని..

– అంగన్వాడి సూపర్‌రైజర్‌గా ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి దర్శికి చెందిన కృష్ణవేణి అనే మహిళ తన వద్ద రూ.7.50 లక్షలు మరియు మరో కొంతమంది దగ్గర డబ్బులు కట్టించుకొని ఉద్యోగం ఇప్పించకపోగా కట్టిన డబ్బులు అడుగుతుంటే ఇవ్వకుండా బెదిరిస్తున్నారని దర్శి చెందిన ఒక మహిళ ఫిర్యాదు చేశారు.

– ఇంజనీరింగ్ చదివిన తనకు ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి తన వద్ద నుండి కడప జిల్లా పెద్ద పుసుపుల మండలం చెందిన కిరణ్ అనే వ్యక్తి రూ1,10,000 తీసుకొని ఉద్యోగం ఇప్పించకపోగా ఇచ్చిన డబ్బుల్లో రూ 49,000 మాత్రమే ఇచ్చి మిగతావి తిరిగి ఇవ్వకుండా మోసం చేశారని మర్రిపూడి మండలానికి చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు.

కార్యక్రమంలో ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఎస్పీ (క్రైమ్)యస్.వి.శ్రీధర్ రావు, డీఎస్పీ డిఎస్‌పి బి.మరియాదాసు, ఒంగోలు డిఎస్పీ నారాయణస్వామి రెడ్డి, ఒంగోలు ట్రాఫిక్ డిఎస్పీ వి.శ్రీనివాసరావు, ఐసిసిఆర్ ఇన్స్పెక్టర్ దుర్గా ప్రసాద్, ప్యానల్ అడ్వకేట్ బీవీ శివరామకృష్ణ పాల్గొన్నారు.

ఆశావర్కర్ల ఎంపికపై విచారణ

ప్రజాశక్తి-కొత్తపట్నం

ఆశావర్కర్ల ఎంపికపై కలెక్టర్ ఆదేశాలతో డిప్యూటీ డిఎంహెచ్ఒ బి.మాధవీలత సోమవారం కొత్తపట్నం పిహెచ్‌సిలో విచారణ చేపట్టారు. వైద్యాధికారి, ఫిర్యాదుదారు, ఆశావర్కర్లు, ఏఎన్‌ఎం, నోడల్ ఆఫీసర్‌ల నుంచి లిఖితపూర్వకంగా స్టేట్మెంట్ తీసుకున్నారు. విచారణ నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు.

8, 9 తేదీల్లో ఎంపీ మాగుంట పర్యటన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఈనెల 8, 9 తేదీలలో పలు కార్యక్రమాలలో పాల్గొననున్నారు. 8వ తేదీ ఉదయం గంటలకు కనిగిరి పట్టణంలో నందనమారెళ్ళ నుండి పామూరు బస్టాండ్ వరకు వైసిపి నిర్వహించే సామాజిక సాధికార బస్సు యాత్ర కార్యక్రమాలలో స్థానిక శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్‌తో కలసి పాల్గొంటారు. ఈ నెల 9వ తేదీ ఉదయం 10 గంటలకు ఒంగోలులో స్థానికంగా జరిగే కార్యక్రమాలకు హాజరవుతారు.

‘ప్రకాశం’ను కరువు జిల్లాగా ప్రకటించాలి

సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా

కనిగిరిలో ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-కనిగిరి

ప్రకాశం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని, ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కనిగిరి పట్టణంలో సిపిఎం పట్టణ కార్యదర్శి పిసి కేశవరావు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆర్‌డిఒ పాలపర్తి జాన్ ఇర్విన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి మాట్లాడుతూ కనిగిరి రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలను కరువు మండలాల జాబితాలో చేర్చి సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కనిగిరి పట్టణంతోపాటు నియోజకవర్గంలోని ఆరు మండలాల ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని కోరారు. కనిగిరి ప్రాంతంలో భూఆక్రమణదారులపై కఠినచర్యలు చేపట్టాలని కోరారు. అసైన్‌మెంట్ భూముల్లో నిబంధనలకు విరుద్ధంగా వెంచర్లు వేస్తున్న వారిపై చర్యలు చేపట్టాలని కోరారు. కనిగిరి మండలానికి తహశీల్దార్‌ను వెంటనే నియమించి రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం ఆర్‌డిఒ మాట్లాడుతూ ఆర్‌డబ్ల్యూఎస్, రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పిల్లి తిప్పారెడ్డి, బడుగు వెంకటేశ్వర్లు, రాయళ్ల మాలకొండయ్య, ఎస్కే బషీరా, మైమూన్, ప్రసన్న, శాంతకుమారి, రమణమ్మ, ఏడుకొండలు, యు పిచ్చయ్య, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కరువు మండలాల జాబితాలో చేర్చాలి

మార్కాపురంలో ధర్నా చేస్తున్న నాయకులు

మార్కాపురం రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో మార్కాపురం డివిజన్‌ను చేర్చాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక ఉప కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి డి.సోమయ్య మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశంలో వర్షాలు లేక తీవ్రమైన కరువు ఏర్పడిందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో మార్కాపురం డివిజన్‌ను చేర్చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నీటి సమస్య తీవ్రంగా ఉందని పశువులకు సైతం తాగునీరు లేక అనేక అవస్థలకు గురవుతున్నాయని, వర్షాలు లేకపోవడంతో నీటివసతి లేక పంటల ఎండిపోవడం జరిగిందన్నారు. రైతులు పంటలపై పెట్టిన పెట్టుబడులు మట్టిలో కలిసిపోయాయని, ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని, మిరప పంటకు రూ.50 వేలు, పత్తి పంటకు రూ.25 వేలు, మినుము కంది కూరగాయలు తదితర పంటకు రూ.20 వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని, నీటి తొట్లను నిర్మించి పశువులకు నీటిని అందించాలని అన్నారు. గ్రామాలలో వెంటనే ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించి కూలి రూ.600 ఇవ్వాలని అన్నారు. వెలుగొండ ప్రాజెక్టుకు నీటిని వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుమ్మా బాలనాగయ్య,డీకేఎం రఫీ,పి రుబెన్, ఎస్ కే నన్నేసా, పాపిరెడ్డి ,కే నగేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-కొత్తపట్నం

కొత్తపట్నం మండల కేంద్రం పరిధిలోని శాఖా గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నవంబర్ 14 నుంచి 20 వరకు నిర్వహించనున్నట్లు గ్రంథపాలకులు సి.హెచ్.అజయ్‌బాబు తెలిపారు. ఈ వారోత్సవాల్లో భాగంగా మూడో తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు వ్యాసరచన, వక్తత్వ, ముగ్గులు, చిత్రలేఖనం, చదరంగం, పాటలు, నత్యం, మ్యూజికల్ చైర్స్, ఆటలు పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ పోటీల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులకు 20వ తేదీన బహుమతులు అందజేస్తామని గ్రంథాలయ అధికారి తెలిపారు.

‘భవిష్యత్‌కు గ్యారెంటీ’

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

సంతనూతలపాడు మాజీ శాసనసభ్యులు, టిడిపి ఇన్‌ఛార్జి బియన్.విజయకుమార్ ఆదేశాల మేరకు మండలంలోని ఉప్పుగుండూరు ఎస్‌టి కాలనీలో ఆదివారం టిడిపి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ రూపొందించిన మినీ మ్యానిఫెస్టోలో ‘భవిష్యత్తుకి గ్యారెంటీ.. బాబు ష్యూరిటీ’ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి మహిళలను కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్ చార్జి కనగాల శ్రీనివాసరావు, పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు తిరుమలశెట్టి శ్రీను, పార్లమెంట్ బిసి సెల్ ప్రతినిధి సెల్వం , మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు పొట్లూరి నాగమల్లేశ్వరావు పాల్గొన్నారు.

బాణసంచా విక్రయాల్లో

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

కనిగిరి డీఎస్పీ ఆర్.రామరాజు

బాణసంచా దుకాణాన్ని పరిశీలిస్తున్న డిఎస్పీ

ప్రజాశక్తి-కొండపి

దీపావళి పండుగ నేపథ్యంలో నిబంధనల ను అతిక్రమించి టపాసులు విక్రయించినా.. నిల్వ ఉంచినా.. చట్టప్రకారం చర్యలు తీసు కుంటామని కనిగిరి డియస్పీ ఆర్.రామరాజు తెలిపారు. సోమవారం నాడు కొండపి మండ లంలోని చినకండ్లగుంట-తాటాకులపాలెం గ్రామాల మధ్య ఉన్న టపాసుల దుకాణాన్ని డీఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా దుకాణ యజామనులతో మాట్లాడుతూ విక్రయాలు లైసెన్సు కలిగినవారు ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి ఉండాలని, బాణ సంచాలు పేలుడు పదార్థాలు ఇంట్లో నిల్వ ఉంచరాదని, బహిరంగ ప్రదేశాల్లో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేసుకొని విక్రయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కొండపి సిఐ పాండురంగారావు, తహశీల్దార్ పి.సింగారావు పాల్గొన్నారు.

దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ

ప్రజాశక్తి-కొండపి

దేశంలో ఆ ప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తున్నదని ప్రజాస్వామిక హక్కులు చట్టాలు హరించవేయబడుతున్నాయని రైతు వ్యవసాయ కార్మిక, రైతు కూలీ సంఘాల నాయకులు విమర్శించారు. న్యూస్ క్లిక్ పత్రికపై దాడి, ఆ పత్రిక సంపాదకులపై ఉపా కేసులు నమోదు చేయడాన్ని నిరసిస్తూ కొండపిలోని బస్టాండ్ సెంటర్లో సంబంధిత ఎఫ్ఐఆర్ కాపీల ప్రతులు సోమవారం దహనం చేశారు. ఈ సందర్భంగా రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కె.వీరారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి యన్.నాగరాజు మాట్లాడారు. మోడీ ప్రభుత్వ నియంతృత్వ చర్యలను ఖండించారు. కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు కెజి మస్తాన్ అధ్యక్షత వహించారు. కార్మిక కర్షక సంఘాల నాయకులు యు.లక్ష్మి, మల్లెల పెద్ద పేతురు, ముప్పరాజు బ్రహ్మయ్య, జి.వందనం, ఏ.సూరిబాబు, ఏపూరి బ్రహ్మయ్య, పి.రోశయ్య, వై.రూబెన్ తదితరులు పాల్గొన్నారు.

స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న ఆర్‌డిఒ హేలాషారోన్

స్పందనను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - రేపల్లె

స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో సోమవారం జరిగే స్పందన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డిఓ హేలా షరోన్ తెలిపారు. సోమవారం జరిగిన స్పందనలో మూడు అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ తెలిపారు. రేపల్లె మున్సిపాలిటీలో డ్రైనేజీ డిపార్ట్మెంట్‌కు సంబంధించిన ఒక అర్జీ, నగరం మండలం అల్లపర్రు, దూళిపూడి గ్రామాల్లో భూమి ఆన్లైన్ చేయుటకు రెండు అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ప్రజా సమస్యలను స్పందన ద్వారా సత్వరమే పరిష్కరించనున్నట్లు తెలిపారు. స్పందనలో వచ్చిన ప్రతి ఫిర్యాదుకు అధికారులు తక్షణమే స్పందించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రేపల్లె, వేమూరు నియోజకవర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్పందన కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు.

సోలార్ సిస్టమ్‌పై వర్క్‌షాపులో వివరిస్తున్న లెక్చరర్

సోలార్ పివి సిస్టమ్స్‌పై వర్క్ షాప్

ప్రజాశక్తి - వేటపాలెం

సోలార్ పివి సిస్టన్స్ పై వర్క్ షాపు విజయవంతంగా ముగిసినట్లు కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్‌వి రమణమూర్తి సోమవారం తెలిపారు. ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 3, 4తేదీల్లో బిటెక్ 2, 3వ సంవత్సరాలు చదువుతున్న విద్యార్థులకు హైదరాబాద్ గ్రీన్వియాన్ ఎనర్జీ టెక్నాలజీస్ సహకారంతో సోలార్ పివి సిస్టన్స్ తయారిపై వర్క్ షాపు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ఎం వేణుగోపాలరావు తెలిపారు. సోలార్ సిస్టమ్ పర్యావరణానికి మేలు చేస్తుందని అన్నారు. సోలార్ పివి సిస్టంను పని చేయించేటప్పుడు తీసుకోవాల్సిన అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు ఇఇఇ విభాగాధిపతి ఎస్‌విడి అనిల్ కుమార్ తెలిపారు. విద్యార్థులకు ఈ వర్క్‌షాపులో ప్రాక్టికల్స్ నిర్వహించి సోలార్ ఎనర్జిని పోటో ఓల్టాయిక్ పానల్స్ ద్వారా సంగ్రహించి, వివిధ ప్రయోగాలను విద్యార్థులచే నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంకు కన్వినర్‌గా జి కళాధర్ వ్యవహరించారు.

బాణాసంచా దుకాణంలో తనిఖీ చేస్తున్న ఎస్ఐ సురేష్

బాణసంచా దుకాణాల్లో పరిశీలన

ప్రజాశక్తి - వేటపాలెం

ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి బాలసంచా విక్రయ దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ సురేష్ తెలిపారు. మండలంలోని చెల్లారెడ్డిపాలెం పంచాయితీ శ్రీనివాస ఫైర్ దుకాణాన్ని, అక్కయ్యపాలెం పంచాయతీ అఖిల్ ఫైర్ దుకాణాన్ని సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా దుకాణాల లైసెన్సులను ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. దుకాణంలో ఉన్న ఫైర్ గ్యాస్ సిలిండర్లను, వాటర్ ట్యాంకలను, బిల్ బుక్కులు, రసీదులను పరిశీలించారు. అన్ని రకాల ముందస్తు జాగ్రత్త చర్యలు తప్పనిసరి అని హెచ్చరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే తనకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ మల్లారపు శ్రీనివాసరావు ఉన్నారు.

ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన జగన్

ప్రజాశక్తి - పర్చూరు

ప్రజాసంకల్ప యాత్ర మొదలై నేటికి ఆరేళ్ళు పూర్తయ్యాయని వైసిపి మండల కన్వీనర్ కఠారి అప్పారావు అన్నారు. ఒక్కో అడుగుతో ముందుకు సాగిన జగన్ జనం గుండెల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. ప్రజా సంకల్ప యాత్ర ప్రారంభమై ఆరేళ్ళు పూర్తైన సందర్భంగా స్థానిక వైసిపి కార్యాలయంలో డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ కేకుని కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంటరిగా బయలుదేరిన జగన్ కు కోట్లాదిమంది అభిమానులు తోడయ్యారని అన్నారు. పాదయాత్ర సమయంలో జగన్మోహన్ రెడ్డి అనేక మంది ప్రజల కష్ట సుఖాలను తెలుసుకున్నారని వివరించారు. ఎలక్షన్ మేనిఫెస్టోలో పొందుపర్చారని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఏకైక సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అందరూ కొనియాడారు. మరోసారి వైసీపీని గెలుపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ బాబుల్లా, చిన్నాగంజాం మండల కన్వీనర్ నాగేశ్వరరెడ్డి, మార్టూరు మండల కన్వీనర్ పఠాన్ కాలేష, నాయకులు గడ్డం మస్తాన్ వలి, కంచెనపల్లి రమేష్, నూతలపాటి బలరాం, మల్లా శ్రీను, అడపా సుధాకరరెడ్డి, షేక్ కాలేష, కె చిన్నయ్య, వై రామకృష్ణ, జి మహేష్, కూరాకుల ఇస్సాకు, జూపూడి రోశయ్య, నరసింహారావు, లంకా శివ, కొల్లా శ్రీహరి పాల్గొన్నారు.

పర్చూరులో కేక్ కట్ చేస్తున్న వైసిపి నేతలు

చీరాలలో కేక్ కట్ చేస్తున్న చైర్మన్ జంజనం శ్రీనివాసరావు

చీరాల : వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కరణం వెంకటేష్ బాబు ఆదేశాల మేరకు జననేత సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రజాసంకల్ప పాదయాత్రను ప్రారంభించి 6ఏళ్ళు పూర్తయిన సందర్భంగా చీరాల గడియార స్థంభం సెంటర్‌లోని డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రజాసంకల్ప యాత్ర వార్షికోత్సవ కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఆరేళ్ల క్రితం ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్మోహన్‌రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతుండగా ఆనాటి ప్రభుత్వం మైక్ కట్‌చేసిన సందర్భంలో అసెంబ్లీని బాయ్‌కాట్ చేసి ప్రజా క్షేత్రంలో నిలిచేందుకు చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర ప్రారంభించి నేటికి ఆరు సంవత్సరాలైందని మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, వైసిపి పట్టణ అధ్యక్షులు కొండ్రు బాబ్జీ, వైసిపి వేటపాలెం మండలం అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు పులి వెంకటేశ్వర్లు, వైసిపి జిల్లా కార్యదర్శి శిఖా సురేష్, ఆర్‌బికె చైర్మన్లు కావూరి రమణారెడ్డి, పల్లపోలు శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వార్డు ఇన్చార్జిలు, చీరాల, వేటపాలెం మండలాల నాయకులు, కరణం అభిమానులు పాల్గొన్నారు.

చీరాల : సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప పాదయాత్రకు నాంది పలికి ఆరేళ్ల అయిన సందర్భంగా దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర ఆధ్వర్యంలో వైసిపి నాయకులు కేకు కట్ చేసి, స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ ఆనాటి ప్రతిపక్ష నేతగా అసెంబ్లీలో ప్రజా సమస్యలపై జగనన్న మాట్లాడుతుండగా మైక్ కట్ చేసిన చంద్రబాబు అహంకారాన్ని సవాల్ చేస్తూ అసెంబ్లీ నుండి వాక్ అవుట్ చేసి ప్రజల మధ్యకు ప్రజా సంకల్ప పాదయాత్రతో మొదటి అడుగు వేసి నేటికి ఆరేళ్ల పూర్తి అయిందని అన్నారు. ఈ తరుణంలో పాదయాత్ర లో వచ్చిన వినతులు స్వీకరించి వాటి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చి ప్రజా ఆమోదంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ప్రజా సంక్షేమ పరిపాలన అందిస్తున్న జగనన్నకు కృతజ్ఞతలు తెలిపారు. మరో 30ఏళ్లు జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండాలని కోరారు. సామాజిక న్యాయంతో బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో ప్రాధాన్యత కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. రాబోవు కాలంలో జనాభా దామాషా ప్రకారం బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో ప్రాతినిధ్యం ఇస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో అఫ్కో మాజీ డైరెక్టర్ మాచర్ల గౌరి శంకర్, వైసిపి సీనియర్ నాయకులు సప్రం లవకుమార్, నాసిక కోటిలింగం, గౌరాబత్తుని శంకరరావు, రామ్మూర్తి నాయుడు, అసోది వెంకట స్వామిరెడ్డి, భాస్కర్ యాదవ్, బీరక సురేష్, మన్మథరావు, పన్నెం సుబ్రహ్మణ్యం, వెంకట సుబ్బారావు, పన్నెం మల్లి, చింతా ప్రభాకర్, హుస్సేన్, దేవన గంగాధర, గుంటూరు బ్రహ్మం, బట్ట శివ, అంజిరెడ్డి, స్టాలిన్, యశ్వంతరావు పాల్గొన్నారు.

కేక్ తినిపిస్తున్న దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ సురేంద్ర

వైసిపిలో ఉన్న దళితులపై అక్రమ కేసులు

ప్రజాశక్తి - యద్దనపూడి

మండల కేంద్రమైన యద్దనపూడిలో సోమవారం రాత్రి వైసిపి దళిత నాయకులు జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర ఆరు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా విలేకర్ల సమావేశం నిర్వహించారు. మొదట గ్రామంలోని వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు నివాళి అర్పించారు. పర్చూరు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు రవీంద్రనాథ్ ఠాగూర్ మాట్లాడుతూ నియోజకవర్గ సమన్వయకర్త వైసిపిలోని దళితులకు అన్యాయం చేస్తున్నాడని ఆరోపించారు. పర్చూరు నియోజకవర్గ ఎస్‌సి సెల్ అధ్యక్షుడు పి రాంబాబు మాట్లాడుతూ వైసిపి కోసం పనిచేస్తూ ఆత్మ గౌరవంతో జీవిస్తున్న తమపై పోలీసులు ద్వారా అక్రమ కేసులు పెట్టిస్తున్నాడని అన్నారు. పోలూరు గ్రామంలో వైసిపి సోషల్ మీడియా కోఆర్డినేటర్ మున్నంగి వీరయ్యపై దాడి జరిగినప్పుడు బాధితుడు ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకుంటుండగా ఆసుపత్రి నుండి వచ్చిన నివేదిక ఆధారంగా కేసు కట్టాల్సి ఉండగా పోలీసులుకు చెప్పి కేసు కట్టకుండా చేశారని చెప్పారు. ఆ క్రమంలో జరిగిన గొడవలో ఎదుటి వారికి, తమకు వ్యక్తిగత గొడవలు లేవని చెప్పారు. ఎలాంటి కేసులు పెట్టినా తాము వైసిపి కోసం పనిచేస్తామని చెప్పారు. సమావేశంలో ఎంపిపి పి రజని, పర్చూరు ఎంపిపి ఆనంద కుమారి, యద్దనపూడి ఉపాధ్యక్షులు పి శ్యాంసన్, నాయకులు వీరారెడ్డి, బసివిరెడ్డి పాల్గొన్నారు.

సమావేశంలో వైసిపి నాయకులు రాంబాబు

మహిళా రిజర్వేషన్‌పై స్పష్టత ఇవ్వాలి

ప్రజాశక్తి - బాపట్ల

పార్లమెంటులో ఆమోదించిన మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబిసి మహిళలకు ఎంత శాతం కేటాయించారనే అంశంపై వివరణ ఇవ్వాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం నాయకులు సోమవారం స్పందనలో జిల్లా సంయుక్త కలెక్టర్ చామకూరి శ్రీధర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ సంఘం జిల్లా కార్యదర్శి బాపట్ల రవికుమార్ మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లుపై సరైన స్పష్టత ఇవ్వాలని కోరారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విజయవాడలో జరిగే ఒకరోజు ధర్నాకు సంఘీభావంగా నిరసన వ్యక్తం చేయాలని రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కేసన శంకరరావు, అన్నవరపు నాగమల్లేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు జువ్వా శివరాం ప్రసాద్ సూచనల మేరకు జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం జేసీ శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశామని అన్నారు. 65శాతం ఉన్న బీసీలకు సముచిత స్థానం కల్పించకపోవడం బాధాకరమని అన్నారు. రాజకీయ బానిసలుగా ఓబీసీలు కొనసాగడం ఇకపై జరగదనే విషయాన్ని పాలకులు గుర్తించాలని అన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మహిళ విభాగం పట్టణ అధ్యక్షురాలు కాకుమాను చంద్రకళ, జిల్లా కార్యదర్శి మారం రవికుమార్, నాయకులు కె విజయలక్ష్మి, సుకన్య, రామతీర్థం, మల్లంపాటి రమాదేవి, ఆర్ శ్రీను పాల్గొన్నారు.

జెసి శ్రీధర్‌కు వినతి పత్రం ఇస్తున్న బిసి నేతలు

సమావేశంలో ఇన్‌ఛార్జి ఎంపిడిఒ లక్ష్మినారాయణ

'మా నమ్మకం నువ్వే జగన్'

ప్రజాశక్తి -కారంచేడు

మండలంలో త్వరలో జరగనున్న మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంపై ఎంపీడీఓ కార్యాలయంలో సమీక్ష సమావేశం సోమవారం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోనివచ్చిన కార్యక్రమాన్ని అన్ని పంచాయతీల్లో నిర్వహించాలని ఇన్చార్జి ఎంపీడీఓ పి లక్ష్మీనారాయణ చెప్పారు. ఈనెల 11న కారంచేడు ఒకటి, 12న కారంచేడు రెండు, 14న కారంచేడు మూడు సచివాలయంలో, 15న స్వర్ణ ఒకటి, 16న స్వర్ణ రెండు సచివాలయాల్లో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. తిమిడిదపాడు సచివాలయంలో 17న, ఆదిపూడిలో 20న, దగ్గుబాడులో 21న, జరుబులవారిపాలెంలో 22న, కొడవలివారిపాలెంలో 23న జరుగుతుందని చెప్పారు. కార్యక్రమాలకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేశారు. సమావేశంలో ఈఓఆర్డి ఆర్ రమేష్ బాబు, పంచాయతీల కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నేడు మండల సమావేశం

ప్రజాశక్తి - నిజాంపట్నం

మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఈ నెల 7న మంగళవారం మధ్యాహ్నం 2గంటలకు స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఎన్ నాగలక్ష్మి సోమవారం తెలిపారు. ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల, హరనాథబాబు అధ్యక్షతన జరిగే సమావేశంలో అన్ని శాఖల అధికారులతో శాఖ పరమైన అంశాలపై సమీక్ష జరుగుతుందని తెలిపారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు హాజరు కావాలని కోరారు.

టిడిపితో భవిష్యత్తుకు గ్యారెంటీ

ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - అద్దంకి

బాబు షుఉ్యరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం మండలంలోని వెంపరాల గ్రామంలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సోమవారం నిర్వహించారు. ఇంటింటికి తాము అధికారానికి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాలను వివరిస్తూ మిని మేని ఫేస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. తల్లికి వందనం ద్వారా రూ.15వేలు, యువగళం నిధి కింద నిరుద్యోగ యువతకు నెలకు రూ.3వేలు, ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేల ఆర్థిక సాయం, బీసీలకు రక్షణ చట్టం, దీపం పథకం కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహాశక్తి కింద 18నుంచి 59ఏళ్లలోపు మహిళకు నెలకు రూ.1,500 ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షంలో రైతేరాజు అన్న సిఎం జగన్ అధికారానికి వచ్చాక రైతుఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని దేశంలోనే 2వ స్థానంలో నిలిపాడని అన్నారు. ఏడాదికి వ్యవసాయ పెట్టుబడికి రూ.13,500ఇస్తానని చెప్పి గడిచిన నాలుగేళ్లుగా రైతులసంఖ్యను తగ్గించి సాయాన్ని కూడా రూ.7,500కే పరిమితంచేశాడని ఆరోపించారు. ఇదేనా నూరుశాతం మేనిఫెస్టో అమలు చేయడం అని ప్రశ్నించారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

భట్టిప్రోలు : టిడిపి చేపట్టిన బాబు షఉరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లాలని మాజీ మంత్రి నక్క ఆనంద్ బాబు కోరారు. స్థానిక వాసవి కళ్యాణ మండపంలో మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి టిడిపి పట్టణ కార్యదర్శి కుక్కల వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఆనందబాబు మాట్లాడుతూ ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్, హౌస్ హెూల్డ్ మ్యాపింగ్‌ను క్లస్టర్, బూత్, యూనిట్ కన్వీనర్లు బాధ్యత వహించి పరిశీలించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ప్రతిపక్షాలపై ఎన్ని అరాచకాలు సృష్టించి అక్రమ కేసులు బనాయిం చినప్పటికీ ప్రజలు ప్రతి అంశాన్ని గమనిస్తూనే ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు సిరాజుద్దీన్, ఎస్సీ సెల్ నాయకులు అనపర్తి సుందర్రావు, ఎడ్ల జయశీలరావు, బట్టు మల్లికార్జునరావు, దీపాల శివప్రసాద్, వామనపల్లి కోటేశ్వరరావు, మాచర్ల నాగరాజు, డోలా శివకుమార్, కంభం సుధీర్ పాల్గొన్నారు.

భట్టిప్రోలు సమావేశంలో మాజీ మంత్రి ఆనందబాబు

చీరాల : టిడిపి తోనే రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని టిడిపి నాయకులు పేర్కొన్నారు. టిడిపి ఇంచార్జ్ కొండయ్య ఆధ్వర్యంలో కొత్తపేట శ్రీనివాసపురంలో టిడిపి గ్రామ అధ్యక్షుడు విష్ణుమొలకల మధుబాబు భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో బూత్ కన్వీనర్ గోలి సుబ్రహ్మణ్యం, కౌతరపు జనార్ధనరావు, అంగిరేకుల వెంకటేశ్వరరావు, మలిశెట్టి లక్ష్మణ, నున్న సుబ్బారావు, మలిశెట్టి శ్రీనివాసరావు, పూస హరిబాబు, బిట్రా చైతన్య, అవ్వారు తారక్, కీర్తి ప్రసాద్, నాసిక ఆనంద్, తోట సాంబశివరావు, కుంచాల అమృత్, ఎస్‌కె సాజిద్, కె హేమంత్, ఎస్‌కె అలీమ్, జంగిలి ఆదినారాయణ పాల్గొన్నారు.

చీరాలలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న టిడిపి కార్యకర్తలు

బట్టిప్రోలులో అకాల వర్షానికి జలమయమైన రోడ్లు

వర్షంతో రైతుల్లో ఆనందం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఆదివారం రాత్రి నుండి కురుస్తున్న అకాల వర్షానికి వివిధ గ్రామాల్లో రహదారులు పూర్తిగా జలమయం అయ్యాయి. వెల్లటూరు ప్రధాన రహదారిపై వర్షపు నీరు మోకాటిలోతు పైగా నిలబడటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వెల్టూరు ప్రధాన రహదారి లోతట్టు ప్రాంతం కావడంతో వర్షపు నీరు బయటికి వెళ్లే మార్గం లేక రోజులు తరబడి రహదారిపై నిల్వ ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. గ్రామానికి పడమర వైపున సాగునీటి కాలువ లాకు, తూర్పు వైపున కృష్ణానది కరకట్ట ఎత్తుగా ఉండటంతో వర్షపు నీరు వేగంగా బయటికి వెళ్లే మార్గం లేదు. క్రమ క్రమంగా నీరు తగ్గాల్సి ఉండటంతో రహదారి నిండిపోయింది. నిలిచిన నీరు బయటకు పోయేందుకు ఎక్కువ సమయం పడుతుందని గ్రామస్తులు పేర్కొంటు న్నారు. దీనివలన చిరు వ్యాపారులకు, దుకాణదారులకు, లంక గ్రామాల నుండి ప్రజలు రాకపోకలకు ఇబ్బందికరంగా మారుతుందని వాపోతున్నారు.

రైతుల్లో ఆనందం : గత నెల రోజులుగా వర్షాలు లేక పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళనతో ఉన్నారు. పొట్ట దశలో ఉన్న వరి పంట నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన చెందారు. అయితే అన్యాహంగా ప్రస్తుతం కురిసిన వర్షం పైర్లకు, రైతులకు ఊరట ఇచ్చింది. పొట్ట దశలో ఉన్న వరిపైరుకు ఈ వర్షం మేలు చేస్తుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

చీరాల : పట్టణంలో సోమవారం కురిసిన వర్షానికిరోడ్లు జలమయం అయ్యాయి. బస్టాండ్, గోపాలకృష్ణయ్య పార్క్, ముంత వారి సెంటర్, కారంచేడు గేటు వంటి ప్రధాన కూడలిలో వర్షపు నీరు రోడ్లపై నిలవడంతో వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. వర్షం ధాటికి లోతట్టు ప్రాంతాలైన దండుబాటు, సెయింట్ ఆన్స్ స్కూల్ సమీపంలోని రోశయ్య కాలనీలో నీళ్లు చేరడంతో ఆ ప్రాంతవాసులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షపు నీటిని మోటర్ల ద్వారా బయటికి పంపించేందుకు మున్సిపల్ అధికారులతో వార్డ్ ఇంచార్జి సల్లూరి అనీల్‌తో సిపిఎం నాయకులు చర్చించారు. పరిస్థితి పరిశీలించి తక్షణ ఏర్పాట్లు చేసేందుకు మున్సిపల్ అధికారులు చర్యలు చేపడతామన్నారు.

ఇసుక తవ్వకాలు చేస్తే కఠినచర్యలు

• ఈపురపాలెంలో ఇసుక తవ్వకాలపై విచారణ • రూ.1.40 కోట్ల మేర జరిమానా

ప్రజాశక్తి - చీరాల

ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాపై అధికారులు ఉక్కు పాదం మోపాలని కలెక్టర్ పి రంజిత్ బాషా ఆదేశించారు. జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం చీరాలలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. జిల్లాలో ఇసుక రేవులు, అసైన్డ్ భూముల నుంచి అనుమతి లేకుండా ఇసుక తవ్వడానికి వీల్లేదని స్పష్టం చేశారు. అక్రమ తవ్వకాలు జరగకుండా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ భవనాలు, పక్కా గృహాలు, నాడు–నేడు పాఠశాలల అభివృద్ధి పనులకు మాత్రమే ఇసుక తవ్వకాలకు అనుమతులు ఉన్నాయని చెప్పారు. ఎలాంటి అనుమతి తీసుకోకుండానే ఇతర అవసరాలకు ఇసుక తవ్వకాలు చేస్తుంటే తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈపురుపాలెంలో ఇసుక అక్రమ తవ్వకాలపై నిశితంగా పరిశీలించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. కర్లపాలెం మండలంలో వేల క్యూబిక్ మీటర్ల ఇసుక అక్రమంగా తవ్వకాలు జరిపినట్లు గుర్తించామని తెలిపారు. బాధ్యులపై రూ.1.40కోట్ల మేర జరిమానా విధించామన్నారు. సముద్రం, నది పరివాహక ప్రాంతాలకు నష్టం జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. నది సంరక్షణలో అధికారుల పర్యవేక్షణ కొరవడిందని అన్నారు. నూతనంగా కొల్లూరు మండలం గాజులంక గ్రామంలో 49,499క్యూబిక్ మీటర్లు, కొల్లూరు మండలం జువ్వలపాలెం గ్రామంలోని ఇసుక రేవు నుంచి 49,600క్యూబిక్ మీటర్లు తవ్వకాలకు అనుమతులిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చారు. సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ పి మహేష్, గనుల శాఖ ఎడి రమేష్, సెబ్ ఉప పర్యవేక్షకులు నరసింహారావు, డిటిసి చంద్రశేఖరరెడ్డి పాల్గొన్నారు.

ఇసుక తవ్వకాలపై అధికారులతో చర్చిస్తున్న కలెక్టర్

బాపట్లకు బస్ సర్వీసులు పెంచరా?

ప్రజాశక్తి - భట్టిప్రోలు

గతంలో బాపట్ల, చీరాలకు వెళ్లే ఆర్టీసీ బస్సులకు అంతగా ప్రజా ఆదరణ ఉండేది కాదు. దీని దృష్ట్యా రేపల్లె, చీరాల డిపోలు కూడా ప్రజలు ఎక్కిదిగే సంఖ్యను బట్టి బస్సులు నడుపుతూ ఉండేవారు. కానీ ప్రస్తుతం బాపట్ల జిల్లా కేంద్రం కావడంతో రేపల్లె, భట్టిప్రోలు, కొల్లూరు, వేమూరు ప్రాంతాల నుండి బాపట్లకు ప్రయాణ అవసరాలు పెరిగాయి. జిల్లా కేంద్రంలోని అధికారులు, కార్యాలయాలకు వివిధ రకాల పనులపై వెళ్లాల్సి వస్తుంది. ప్రజా రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా కేంద్రానికి వెళ్లే మార్గానికి ఆర్టీసీ బస్సులను పెంపుదల చేయాల్సి ఉండగా సంబంధిత అధికారులు ఉన్న బస్సులను కూడా తగ్గించి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. బాపట్ల వెళ్లాలంటే మూడుచోట్ల ఆటోలు మారాల్సిన దుస్థితి ఎదురవు తుందని ప్రజలు వాపోతున్నారు. భట్టిప్రోలు నుంచి బాపట్లకి వెళ్లడానికి భట్టిప్రోలు, చెరుకుపల్లి వరకు, చెరుకుపల్లి నుండి కర్లపాలెం వరకు, కర్లపాలెం నుండి మరో ఆటోలో బాపట్ల వరకు వెళ్లాల్సి వస్తుంది. దీంతో సమయంతోపాటు ఆర్థికంగా అదనపు ఖర్చవుతుంది. ఆటోలకు సరిపడు ప్రయాణికులు వచ్చే వరకు వేచి ఉండాల్సి వస్తుందని జనం చెబుతున్నారు. బాపట్ల నుండి భట్టిప్రోలు, కొల్లూరు, రేపల్లె వంటి ప్రాంతాలకు వచ్చేందుకు కూడా సాయంత్రం 6గంటలకు ఆఖరి బస్సు బాపట్లలో బయలుదేరుతుంది. బాపట్ల కేంద్రం నుండి పలువురు అధికారులు కూడా చెరుకుపల్లి, బట్టుప్రోలు, కొల్లూరు, రేపల్లె మండలాలకు వెళ్లే వారు ఉన్నారు. వీరు విధులు ముగించుకుని తిరిగి బాపట్ల చేరటానికి ప్రయాస పడాల్సి వస్తుంది. రేపల్లె, భట్టిప్రోలు నుండి సాయంత్రం నాలుగు గంటలకు తప్పుకుంటే ఇక బస్సు లేనట్టే. ఇలాంటి పరిస్థితుల్లో ప్రయాణికులు, వివిధ శాఖలలో పనిచేసే అధికారులు సిబ్బంది పడుతున్నారు. బాపట్ల, రేపల్లెకు వయా నగరం మీదుగా నడిచే బస్సులు కూడా ప్రయాణికులకు అందుబాటులోనే ఉన్నాయి. కానీ చెరుకుపల్లి, భట్టిప్రోలు మార్గంలో బస్సులు లేకపోవడం తీవ్ర ఇబ్బందిగా మారింది. అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించి జిల్లా కేంద్రానికి భట్టిప్రోలు, చెరుకుపల్లి మీదుగా ఆర్టీసీ బస్సులు నడపాలని కోరుతున్నారు.

యోగాలో ప్రతిభచూపిన విద్యార్థులకు హెచ్ఎం అభినందన

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి - పంగులూరు

యోగ పోటీలలో మండలంలోని చందలూరు జెడ్‌పి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు రాష్ట్రస్థాయిలో బహుమతులు సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికై నట్లు పాఠశాల హెచ్ఎం చందలూరు గిరిజ సోమవారం తెలిపారు. ఈనెల 1నుండి 3వరకు పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరం జెడ్‌పి ఉన్నత పాఠశాలలో 67వ స్కూల్ గేమ్స్ ఆఫ్ ఇండియా వారిచే ఇంటర్ యోగ గవర్నమెంట్ కం సెలక్షన్స్ పోటీలు జరిగినట్లు తెలిపారు. ఈ పోటీలో అండర్ –14 బాలికల విభాగంలో తమ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న విద్యార్థిని నాయపాము శృతి రాష్ట్ర స్థాయిలో 3వ స్థానం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్రస్థాయిలో యోగా టీం ఈవెంట్‌లో తమ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి నాయపాము సుప్రియ రెండవ స్థానం సాధించి నట్లు తెలిపారు. జాతీయ యోగా పోటీలకు ఎంపికైన నాయపాము శృతిని, యోగ టీం ఈవెంట్లో 2స్థానం సాధిం చిన సుప్రియను, విద్యార్థులకు యోగా శిక్షణ ఇచ్చిన పిఇటి కొండ ప్రతిమను గ్రామ పెద్దలు అభినందించారు. విద్యార్థులుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని ప్రతి సంవత్సరం అందజేస్తున్న గ్రామ పెద్దలు బెల్లంకొండ దశరథకు పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

సమావేశంలో డిఎల్‌పిఒ హనుమంతరావు

అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి- సంతమాగులూరు

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సచివాలయ వ్యవస్థలో సిబ్బంది తమ పనితీరు మెరుగుపరుచుకోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని డిఎల్‌పిఓ దారా హనుమంతరావు తెలిపారు. మండలంలోని మిన్నేకల్లు సచివాలయ సిబ్బందిని సోమవారం హెచ్చరించారు. గ్రామంలోని రెండు చేపల చెరువుల వేలంపాట ప్రక్రియను ప్రారంభించే ముందు సచివాలయ సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించారు. రెండుసార్లు సిబ్బంది పనితీరు సరిగా లేకపోవడం గుర్తించారు. ఈసారి తాను వచ్చేసరికి సిబ్బంది పనితీరు మెరుగు పర్చుకోకపోతే సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. అనంతరం చేపల చెరువు వేలం ప్రక్రియను నిర్వహించారు. చేపల చెరువు వేలంపాటలో ఎవరు పాడక పోవడంతో వేలంపాటను నిలుపుదల చేశారు. త్వరలో మరో తేదీన వేలంపాటను పెడతామని అన్నారు. కార్యక్రమంలో ఈఓ పిఆర్డి శివరామ ప్రసాద్, సర్పంచ్ ముప్పాళ్ళ గోవిందమ్మ పాల్గొన్నారు.

నేడు ఎన్జీరంగా జయంతి

ప్రజాశక్తి - బాపట్ల

ఆచార్య ఎన్‌జి రంగా 123వ జయంతి ఉత్సవాలను ఈ నెల 7న బాపట్ల వ్యవసాయ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు కళాశాల అసోసియేట్ డీన్ వి శ్రీనివాసరావు విలేకరులకు సోమవారం తెలిపారు. జయంతి ఉత్సవ కార్యక్రమానికి సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి లావు నాగేశ్వరరావు విశిష్ట అతిథిగా హాజరవుతారని తెలిపారు. మాజీ రాజ్యసభ సభ్యులు యలమంచిలి శివాజీ, మాజీ మంత్రి వడ్డే శోభనాదేశ్వరరావు, ఎంఎల్‌ఎ కోన రఘుపతి, పొన్నూరు ఎంఎల్‌ఎ కిలారు రోశయ్య, గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ పాల్గొంటారని తెలిపారు. అదే విధంగా రంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో కర్షక వేదం పుస్తకావిష్కరణ జరుగుతుందని తెలిపారు.

బాణసంచా విక్రయ గోడౌన్ల తనిఖీ

బాణసంచా దుకాణం వద్ద తనిఖీ చేస్తున్న ఎస్‌పి మల్లికగర్గ్

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం, టంగుటూరు

దీపావళి పండుగ నేపథ్యంలో జిల్లాలో ఒంగోలు, టంగుటూరులోని బాణాసంచా, టపాసులు తయారీ, నిల్వ మరియు విక్రయ గోడౌన్‌లను మరియు వాటి చుట్టూ పరిసర ప్రాంతాలను ఎస్పీ వకుల్‌జిందాల్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ తీసుకున్న భద్రతా చర్యలపై యజమానులను ఆరా తీసి, వారికి పలు సూచనలు తెలియచేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా బాణాసంచా తయారీ, నిల్వ కేంద్రాలు, దుకాణాల యజమానులు అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకొనేలా చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ అధికారులకు ఎస్పీ సూచించారు. అగ్ని ప్రమాద నివారణ సామాగ్రి, ఫైర్ అలారం సిస్టం, ముందస్తుగా నీరు, ఇసుక వంటివి తప్పక అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, 18 సంవత్సరాల లోపు వారితో బాణసంచా దుకాణాలలో పనిచేయించరాదని, ఆయా కేంద్రాల్లో పనిచేసే వారికి ప్రమాద సమయంలో తీసుకోవలసిన చర్యలపై, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించేలా అవగాహన కలిగించాలని చెప్పారు. గోడౌన్ నిర్వాహకులు దీపావళి పర్వదినం ముగిసే వరకు ప్రభుత్వ నిబంధనలు పాటించకపోతే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్పీ వెంట ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, డిఎస్‌బి డీఎస్పీ బి.మరియాదాసు, ఒంగోలు డిఎస్పీ నారాయణస్వామి రెడ్డి, ఒంగోలు తాలూకా సీఐ భక్తవత్సలరెడ్డి, శింగరాయకొండ సీఐ రంగనాథ్, తాలూకా ఎస్సై మల్లికార్జున, టంగుటూరు ఎస్సై ఖాదర్ బాషా ఉన్నారు.

జనవరిలో రెండో విడత 'సురక్ష'

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రాష్ట్రంలో రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జనవరి నెలలో నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం తాడేపల్లి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్లతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మెరుగైన వైద్య సేవల కోసం సిఫార్సు చేసిన వారిని ఆరోగ్య శ్రీ పథకం క్రింద నెట్ వర్క్ హాస్పిటల్స్ పంపాలన్నారు. రాష్ట్రంలో ప్రజలందరికీ ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ చేయాలని ఆయన చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్‌లో బాపట్ల కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, డి.ఐ.ఓ డాక్టర్ వెంకటేశ్వరు తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ ఉద్యమాన్ని అణచివేసేందుకే.. 'న్యూస్ క్లిక్'పై అక్రమ కేసులు..

- ఎఫ్ఐఆర్ కాపీల ప్రతులు దహనం
- ఒంగోలులో సంయుక్త కిసాన్ మోర్చా నిరసన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

దేశంలో రైతాంగ ఉద్యమాన్ని అణచివేసేందుకే ఆ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్న న్యూస్ క్లిక్ పత్రికపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించిందని పలువురు రైతు, కార్మిక సంఘాల నేతలు ధ్వజమెత్తారు. న్యూస్ క్లిక్ యాజమాన్యాన్ని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఒంగోలు, కలెక్టరేట్ వద్ద సోమవారం న్యూస్ క్లిక్ పత్రికపై నమోదైన ఎఫ్ఐఆర్ కాపీలు దగ్ధం, విశాఖ ఉక్కు ఉద్యమం వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా సంఘీభావంగా సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల జెఎసి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ శక్తులకు కట్టపెట్టేందుకు బిజెపి ప్రభుత్వం కొత్త వ్యవసాయ నల్ల చట్టాలను తెచ్చిందన్నారు. రైతాంగ ఉద్యమం దేశవ్యాప్తంగా ఉధృతం కావటం, ఉత్తరప్రదేశ్ ఎన్నికలు దష్టిలో ఉంచుకొని ఒక అడుగు వెనక్కి వేసి.. ప్రధాని నరేంద్ర మోడీ మూడు నెలల వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకున్నారన్నారు. ఆచరణలో మాత్రం రైతాంగానికి లిఖిత పూర్వకంగా ఇచ్చిన ఒక హామీని నెరవేర్చలేదన్నారు. ఇందుకు తోడుగా రైతాంగ ఉద్యమానికి మద్దతుగా నిలిచిన పత్రికలు, జర్నలిస్టులను, ప్రజా సంఘాలు, వ్యక్తులను లక్ష్యంగా చేసుకొని వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ వారిని జైలుకు పంపడమే లక్ష్యంగా బిజెపి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. అందులో భాగంగానే న్యూస్ క్లిక్ పత్రిక పై కేసులు బనాయించి ఆ పత్రిక యాజమాన్యాన్ని జైలుకు పంపిందన్నారు. న్యూస్ క్లిక్ పత్రికకు చైనా నుండి నిధులు అందుతున్నాయని, ఆ నిధులను దేశంలో రైతాంగ ఉద్యమానికి అందజేసి ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని న్యూస్ క్లిక్ పై అక్రమ కేసులు బనాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే బేషరతుగా న్యూస్ క్లిక్ యాజమాన్యాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు ఉద్యమం 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉద్యమకారులకు తమ సంఘీభావం తెలిపారు. ఉక్కు పరిశ్రమలపై కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా రెండు నాల్కల ధోరణిని విడనాడాలని డిమాండ్ చేశారు. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి.బాలకోటయ్య మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ రైతాంగ ఉద్యమాన్ని అణచివేయటానికి రకరకాల పద్ధతులు అనుసరిస్తున్నారని, ప్రభుత్వ వైఫల్యాలను వెలికితీస్తున్న మీడియా సంస్థలపై దాడులు, దేశద్రోహం కేసులు నమోదు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవటానికి రైతాంగ ఉద్యమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. రాబోయే కాలంలో చేపట్టబోయే ఉద్యమాలకు కౌలు రైతు సంఘం అండగా ఉంటుందన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జి శ్రీనివాసులు మాట్లాడుతూ కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక ప్రభుత్వమని తెలిపారు. రానున్న ఎన్నికలలో బిజెపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు ఈ విషయాన్ని ఆలోచించాలని సూచించారు. అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి చిట్టి పాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బిజెపి ప్రభుత్వానికి రానున్న ఎన్నికలలో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమారెడ్డి మాట్లాడుతూ న్యూస్ క్లిక్ పత్రిక పై ఉన్న కేసులను వెంటనే ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో బిజెపి, వైసిపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఏఐఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి ఎం ఎస్ సాయి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వానిది దేశభక్తి పాలన కాదని, రాజ్యాంగ వ్యతిరేక అరాచక పాలన అని తెలిపారు. ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి ఆర్ మోహన్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ పి డి ఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ అరాచక పాలనకు నాంది పలుకుతుందన్నారు. అనంతరం న్యూస్ క్లిక్ పత్రికపై నమోదైన ఎఫ్ఐఆర్ కాపీలను దగ్ధం చేశారు. కార్యక్రమంలో ఏఐకెఎస్‌ఎస్‌సి జిల్లా కార్యదర్శి బిజసుబ్బారావు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్, ఏఐటియుసి జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్ డి సర్దార్, ఉపాధ్యక్షుడు పివిఆర్ చౌదరి, జిల్లా నాయకులు హరికష్ణ, టి.మహేష్, తంబి శ్రీనివాసులు, పలువురు రైతు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయం

- ఆ దిశగా పనిచేయండి..
- అధికారులకు జేసీ కె.శ్రీనివాసులు ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని స్పందన హాలులో "స్పందన", "డయల్ యువర్ కలెక్టర్' కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన ఫిర్యాదులు. విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో సుమారు 217 అర్జీలు వచ్చాయని, అర్జీలను పరిష్కరించడంలో పారదర్శకత ముఖ్యమన్నారు. ప్రతి అర్జీని నిర్దిష్ట వ్యవధిలో కచ్చితంగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీదారులను ఒకే సమస్యపై పదే పదే తిప్పుకోవడం మంచి పద్ధతి కాదని, పరిష్కరిచలేని అర్జీలను వారికి అర్థమయ్యేలా వివరించాలన్నారు. అర్జీలను పరిష్క రించడంలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని జెసి స్పష్టం చేశారు. పిటిషన్లు రీఓపెన్ కాకుండా చూడాలన్నారు. స్పందన కార్యక్ర మంలో వచ్చిన అర్జీలను పరిష్కరించ డంలో నిర్లక్ష్యం వహించిన అధికారు లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

సమస్యలు తెలుసుకుంటున్న జేసీ శ్రీనివాసులు

డయల్ యువర్ కలెక్టర్‌కి విశేష స్పందన

తొలుత డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ప్రజలు ఫోన్‌లో ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా, మండల స్థాయి అధికారులను ఆదేశించారు. వీటిపై అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో సంయుక్త కలెక్టర్ మాట్లాడారు.

- పొన్నలూరు నుంచి సి.హెచ్. కష్ణయ్య ఫోన్ చేసి గ్రామాలలో సైడు కాల్వలు తీశామని, దానికి సంబంధించిన డబ్బులు ఇంత వరకు ఇవ్వలేదని, ఆ నగదును ఇప్పించాలని జెసిని కోరారు. సంయుక్త కలెక్టర్ స్పందిస్తూ ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు
- కొమరోలు మండలం రెడ్డి చెర్ల గ్రామం నుంచి ఎస్. శ్రీకాంత్ ఫోన్ చేసి స్వచ్ఛభారత్ కార్మికులకు రెండు సంవత్సరాల నుండి జీతాలు రాలేదని, న్యాయం చేయాలని జెసిని కోరారు. ఈ విషయమై ఆయన స్పందిస్తూ ఈ సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
- తర్లుపాడు మండలం పూతలపాడు గ్రామం నుంచి ఆర్. కాశయ్య ఫోన్ చేసి జల కళ పథకంలో బోరు వేశారని, ఇందుకు సంబంధించిన సామగ్రి ఇంకా ఇవ్వలేదని త్వరగా ఇప్పించాలని జెసిని కోరారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.
- కంభం మండలం తురిమెళ్ల గ్రామం నుంచి సి.హెచ్. పద్మ ఫోన్ చేసి సర్వే నెం. 1102లో 54 సెంట్లు భూమి ఉంటే 48 సెంట్లు మాత్రమే ఆన్‌లైన్‌లో నమోదు చేశారని సంయుక్త కలెక్టర్ దష్టికి తీసుకువచ్చారు. ఆయన స్పందిస్తూ ఈ విషయంపై సమగ్ర విచారణ చేసి సమస్యను పరిష్కరించాలని మండల తహశీల్దార్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఉమాదేవి, లోకేశ్వరరావు, వరకుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల వారికీ సామాజిక న్యాయం

ఎంపీ విజయసాయిరెడ్డి

మాట్లాడుతున్న ఎంపీ విజయసాయిరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

వైసిపి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం జరుగుతోందని ఎంపీ వి.విజయసాయిరెడ్డి చెప్పారు. స్థానిక జార్జి ఫార్మశి కళాశాలలో డాక్టర్లు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు, ప్రముఖులతో సామాజిక న్యాయంపై సోమవారం సమావేశం నిర్వహించారు. విజయ సాయిరెడ్డి మాట్లాడుతూ విద్య, వైద్యం, అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేసినట్లు చెప్పారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుబాటులోకి వచ్చినట్లు చెప్పారు. మార్కా పురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డిని మరోసారి 2024 ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. అనంతరం మంత్రి మేరుగు నాగార్జున, మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌లు విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదు

ఎస్పీ వకుల్‌జిందాల్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

స్పందన కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను పరిష్కారం చెయ్యడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పోలీస్ అధికారులను హెచ్చరించారు. ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించడానికి సోమవారం ఎస్పీ పోలీస్ ప్రధాన కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. భూవివాదాలు, కుటుంబ తగాదాలు, భార్యాభర్తల సమస్యలు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన మోసాల గురించి, ఇతర సమస్యల గురించి మొత్తం 42 అర్జీలు వచ్చాయి. స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్, స్పందన సెల్ ఇన్స్పెక్టర్ వి.మాలకొండయ్య , ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

అనుమతి తప్పనిసరి

దీపావళి బాణసంచా తయారీ కేంద్రాలు, నిల్వ చేసే గోడౌన్స్, విక్రయించే దుకాణాలకు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి ఉండాలని, నిర్వాహకులు ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనలు, జాగ్రత్తలు పాటించాలని బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడైనా బాణసంచా సామగ్రి అక్రమ విక్రయాలు, నిల్వలకు సంబంధించిన సమాచారం ఉంటే డయల్ 100, 112 లేదా బాపట్ల జిల్లా పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8333813228 లకు కాల్ చేసి సమాచారం తెలియచేయాలని చెప్పారు.

సమస్యలు తెలుసుకుంటున్న ఎస్‌పి వకుల్‌జిందాల్